Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 4 సంచిక : 117
పేజీలు - 8 వెల- రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

శనివారం 21, అక్టోబర్-2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## సింగరేణి కార్మికులకు దసరా జోష్



3లో..

# కరెంట్ కష్టాలే ఉద్యమం రాజేశాయి

- ఆనాటి అవమానాలు, అనుభవాలే ప్రేరేపించాలి
- కరెంట్‌తో పడ్డ గోసలు అన్నీఇన్నీ కావు
- కరెంట్ కోసం ఆనాటి సిఎంలను నిలదీసా
- తెలంగాణ వచ్చాక కరెంట్ సమస్య లేకుండ చేసాం
- గజ్వేల్ నియోజకవర్గ నేతలో సిఎం కెసిఆర్ ములాఖత్



హైదరాబాద్,అక్టోబర్20 : కరెంట్ కష్టాలే తనను తెలంగాణ ఉద్యమం వైపు మళ్లించాయని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు. ఆనాటి అనుభవాలు,అవమానాలు తెలంగాణ కోసం యుద్ధం చేసేలా చేశాయన్నారు. సమైక్య రాష్ట్రంలో పరిశ్రమలు, కరెంట్ విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం పట్ల నాటి ముఖ్యమంత్రులను ప్రశ్నించిన విషయాన్ని సీఎం కేసీఆర్ వివరించారు. తెలంగాణకు పరిశ్రమలు రావొద్దా.. కరెంట్ కష్టాలతో రైతులు ఇబ్బందులు పడాల్నా.. అని నాటి సీఎంలను నిలదీసినట్లు సీఎం గుర్తు చేశారు. నాటి సమైక్య పాలకుల అరాచకాలను భరించలేకనే తెలంగాణ సంక్షేమం కోసం ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి శ్రీకారం చుట్టానని కేసీఆర్ తెలిపారు. షీమర్ పేట సమీపంలోని తూంకుంటలోని కన్వెన్షన్ హాల్‌లో గజ్వేల్ నియోజకవర్గ ముఖ్య నాయకులతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. నేను మంత్రిగా ఉన్న సమయంలో ఆ రోజున్న ముఖ్యమంత్రి కేబినెట్ మీటింగ్‌లో ఏం మాట్లాడుతారు అంటే.. ఇక తెలంగాణకు పెట్టుబడులు రావు అని అన్నడు. అట్లెట్ల సర్.. నాకర్థం కాదు అని ప్రశ్నించాను.. మిగతా 2లో..

## ప్రజా తెలంగాణ కోరుకుంటే..

# దొరల తెలంగాణ వచ్చింది

- ఓబీసీ కులగణనను ఎందుకు వ్యతిరేకిస్తున్నారు
- ఢిల్లీలో మీకోసం పోరాడడానికి సైనికుడిగా ఉంటా
- జగిత్యాల సభలో రాహుల్ ఆవేశపూరిత ప్రసంగం



హైదరాబాద్,అక్టోబర్20 : బీజేపీ, బీఆర్ఎస్‌లపై ఫైరయ్యారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ. ప్రజా తెలంగాణ కోరుకుంటే..దొరల తెలంగాణ వచ్చిందని విమర్శించారు. ఓబీసీ కులగణనను ఎందుకు వ్యతిరేకిస్తున్నారని ప్రశ్నించారు. ఢిల్లీలో మీకోసం పోరాడడానికి తాను సైనికుడిగా ఉంటానని రాహుల్ గాంధీ అన్నారు. జగిత్యాల కార్నర్ మీటింగ్‌లో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. తన లోక్ సభ సభ్యత్వం రద్దు చేశారని.. తాను ఉంటున్న ఇల్లు తీసుకున్నారని మండిపడ్డారు. మీ ఇల్లు అవసరం లేదు తీసుకోండి.. దేశమంతా తన ఇల్లే అని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతోనే ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ ని తెర్పిస్తామని రాహుల్ హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే..బలహీనవర్గాల కులగణన చేపడతామని స్పష్టం చేశారు. కులగణన అనేది దేశానికి ఎక్స్‌రే లాంటిదన్నారు రాహుల్ గాంధీ.తెలంగాణాకు జరిగిన అన్యాయాన్ని ఈ క్యాస్ట్ సెన్సస్‌తోనే పూడుస్తామని జగిత్యాల సభలో ప్రామిస్ చేశారు రాహుల్ గాంధీ . మిగతా 2లో..

## ఎట్టికైనా, మట్టికైనా

# మనోడో కావాలి

- దొంగ రేవంత్‌రెడ్డిని నమ్మితే ఇక అంతే
- తెలంగాణ ఆకాంక్షను అణిచివేసింది కాంగ్రెస్సే
- రైతుబంధు, దళితబంధు కలలోనైనా ఊహించామా : మంత్రి కెటిఆర్



హైదరాబాద్,అక్టోబర్20 : తెలంగాణ ప్రజల పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఉండే ఆర్తి రాహుల్‌కో, మోదీకో ఉం డదు.. ఎట్టికైనా, మట్టికైనా మనోడే కావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో మంత్రి కేటీఆర్ సమక్షంలో జిట్టా బాలకృష్ణారెడ్డి, మామిళ్ల రాజేందర్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ ప్రసంగించారు. నల్లగొండ జిల్లాలో అత్యధిక మెజార్టీతో గెలిచేది పైళ్ల శేఖర్ రెడ్డి అని కేటీఆర్ తెలిపారు. సొంతింటికి తిరిగి వచ్చిన జిట్టా బాలకృష్ణారెడ్డికి శుభాకాంక్షలు. దారి తప్పిన కొడుకు ఇంటికి తిరిగొచ్చినట్టుంది. ఈనగాసి నక్కలపాలు చేయొద్దని కలిసి వస్తున్నారు. రూ. 50 లక్షలతో అడ్డంగా దొరికిన దొంగ రేవంత్ రెడ్డి. సోనియా గాంధీని బలి దేవత అన్నది రేవంత్ రెడ్డి కాదా అని ప్రశ్నించారు. ఉద్యమంలో బిడ్డలు అమరులు కావడానికి కాంగ్రెస్ కారణం. సోనియమ్మ దయతలచి తెలంగాణ ఇచ్చిందని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. టీఆర్ఎస్ లేకుంటే టీ పీసీసీ, టీ బీజేపీ ఉండేవా? అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీ జాతీయ నేతలు అజ్ఞానంతో మాట్లాడుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. తాము ఎవరికి ఏ టీం, బీ టీం కాదు.. తెలంగాణ ప్రజల టీం అని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీని ముద్దపప్పు అన్నది రేవంత్ రెడ్డే. రేవంత్ అవసరానికి కండువా మార్చుకుంటే తామంతా మారాలా..? తెలంగాణ మిగతా 2లో..

# కాంగ్రెస్ విజయభేరి యాత్ర

## జగిత్యాలలో రాహుల్ సభ



జగిత్యాల అక్టోబర్ 21 (ప్రజా మంటలు) : ఈ ఎన్నికలు దొరల తెలంగాణ ఒకవైపు.. ప్రజా తెలంగాణ ఒక వైపు జరుగుతున్న ఎన్నికలని ఎ.ఐ.సి. సీ కార్యదర్శి రాహుల్ గాంధీ అన్నారు. జగిత్యాల పట్టణంలోని కొత్తబస్టాండ్ చౌరస్తాలో జరిగిన కార్నర్ మీటింగ్ లో రాహుల్ గాంధీ మాట్లాడుతూ ప్రజా తెలంగాణ కోరుకుంటే నియత్రంత్వ దొరల పాలన తెలంగాణ లో సాగుతుందని, ప్రజాస్వామ్య తెలంగాణ వస్తుంది అని భావిస్తే.. దొరల తెలంగాణ వచ్చిందని అన్నారు. ప్రజల ఆకాంక్షలు తీరాలంటే, ప్రజాస్వామ్య తెలంగాణ కొరకు జగిత్యాల కాంగ్రెస్ అభ్యర్థి టి జీవన రెడ్డిని, ధర్మపురి అభ్యర్థి అడ్లూరి లకస్మాన్ కుమార్ ను గెలిపించాలని కోరారు. భూ కబ్జాలు, మద్యం మాఫియా-ఒక కుటుంబం జేబుల్లోకి పోతోందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం పెట్టుబడి వర్గాల కోసం.. దొరల కోసం ఇవ్వలేదు.. సామాజిక తెలంగాణ కోసం ఇచ్చామని, సామాజిక నిర్మాణం కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. బీఆర్ ఎస్ చక్కెర కర్మాగారం మూసివేసింది.... కాంగ్రెస్ అధికారం లోకి రాగానే చక్కెర ఫ్యాక్టరీలు పునః ప్రారంభిస్తామన్నారు. పసుపు పై ప్రతి క్వింటాల్ పై 12000 నుండి 15000 మద్దతు ధర చెల్లిస్తాం. వరి ధాన్యం పై ప్రతి క్వింటాల్ పై మద్దతు ధర పై అదనంగా రు.500 ఇస్తామన్నారు. తెలంగాణ ప్రజలతో దశాబ్దాల తరబడి అనుభందం ఉందని, జవహర్లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ నుండి అనుభందం ఉందని అన్నారు. బీజేపీ, బీ ఆర్ ఎస్, ఎం ఐ ఎం ఒకే కూటమని, చీకటి ఒప్పందం తో పని చేస్తాయనిమ, మోడీ బిల్లు లకు బీ ఆర్ ఎస్ సపోర్ట్ చేస్తుందని అన్నారు.మత తత్వ రాజకీయ పార్టీ తో పోరాటం చేస్తున్న.. పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేసి ఇంట్లో నుండి వెళ్ళ గొట్టారు.. నాకు ఇల్లు అవసరం లేదు.. దేశమే నా ఇల్లు.... తెలంగాణలోని ప్రతి నిరుపేద ఇల్లు నాదే అని అన్నారు. రాజస్థాన్, మహారాష్ట్ర ఏ రాష్ట్రంలో ఎక్కడైనా ఎం ఐ ఎం బిజెపి కి సపోర్ట్ గా పోటీ చేస్తుంది. కాంగ్రెస్ విజయాన్ని అడ్డుకోవడమే బిజెపి, ఏం ఐ ఎం. లక్ష్యమని అన్నారు. సీఎం కెసిఆర్ బలహీన వర్గాలకు కల్పించే రిజర్వేషన్ కూడా చొరవ చూపడం లేదు. మిగతా 2లో..

## సిద్దిపేటకి రైలు ఇచ్చిన ఘనత

# ప్రధాని మోడీదే

- అవినీతి అనే పదానికి కవల పిల్లలు కాంగ్రెస్, బీఆర్ఎస్
- కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ



2లో..

## అభ్యర్థుల జాబితాపై

# కసరత్తు

- అభ్యర్థుల జాబితాపై కసరత్తు కొనసాగుతుంది
- గెలుపు గుర్రాలకి సీట్లు ఇవ్వబోతునన్నాం
- బిజెపి కేంద్ర ఎన్నికల కమిటీ సభ్యులు లక్ష్మణ్

2లో..

## గరిష్ట స్థాయికి

# వడ్డీ రేట్లు

- ప్రస్తుత ఆర్థిక విధాన రూపకల్పన సంక్లిష్టంగా మారింది
- ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడి

# అధికాపార్టీ వైపు అధికారుల మోజు

- రాజీనామాలు చేసి పార్టీల్లో చేరుతున్న వైనం
- ఇప్పటికే పులువురు అధికారుల చేరిక
- తాజాగా మామిళ్ల రాజేందర్ చేరికతో పరాకాష్ట



హైదరాబాద్,అక్టోబర్20 : అధికారులకు రాజకీయాలపై మోజు పెరుగుతోంది. దీంతో వారు రిటైర్ అయ్యాకనో లేదా..వాలంటరీ రిటైర్మెంట్ తీసుకునో అధికార పార్టీలో చేరుతున్నారు. తాజాగా తెలంగాణలో ఇలా మామిళ్ల రాజేందర్ చేరారు. వైద్యారోగ్యశాఖ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు కూడా విఆర్ఎస్ తీసుకుని బిఆర్ఎస్‌లో చేరాలనుకున్నారు. కానీ అది సాకారం కాలేదు. ఇప్పటికే తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలవడంతో రాజకీయాలు వేడెక్కాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు ప్రచారం మొదలు పెట్టేశారు. నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఒకేసారి 115 మంది అభ్యర్థులను ప్రకటించి, ప్రత్యర్థులపై పైచేయి సాధించారు. ఇప్పటికే మెజార్టీ అభ్యర్థులకు బీఫారాలను అందజేశారు. బీఫారాలు అందుకున్న నేతలు నియోజకవర్గాల్లో ఇంటింటికీ ప్రచారం చేస్తున్నారు. ఇటు కేసీఆర్ ప్రతి రోజు 2, 3 నియోజకవర్గాలను తిరుగుతున్నారు. అటు కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీ రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ తెలంగాణలో ప్రచారాన్ని మొదలు పెట్టేశారు. కేసీఆర్ వైఫల్యాలను ఎత్తిచూపుతున్నారు. మరోవైపు ఎన్నికల్లో పోటీ చేసేందుకు తెలుగు రాష్టాల్లోని అధికారులు ఆసక్తి చూపుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలకు రాజీనామా చేసి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ల్లోని పలువురు అధికారులు ఇప్పటికే ప్రభుత్వ ఉద్యోగాలకు రాజీనామా ఎన్నికల్లో పోటీ చేశారు. కొందరు రాజకీయాల్లోనూ సక్సెస్ అందుకున్నారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడం ద్వారా ప్రజలకు మరింత సేవ చేయవచ్చని, వారి సమస్యలకు పరిష్కారానికి పాటు పడవచ్చని అంటున్నారు. గెజిటెడ్ అధికారుల నుంచి ఐఏఎస్, ఐపీఎస్ ల వరకూ ఉద్యోగాలకు రాజీనామా చేస్తున్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉత్సాహం చూపిస్తున్నారు. టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్ ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేశారు. సంగారెడ్డి జిల్లాకు చెందిన ఆయన వైద్య, ఆరోగ్య శాఖలో సూపరింటెండెంట్ గా పని చేస్తున్నారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలన్న లక్ష్యంతో ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నారు. ఉద్యోగానికి రాజీనామా చేస్తూ వీఆర్ఎస్ కు దరఖాస్తు చేసుకున్నారు. మామిళ్ల రాజేందర్ దరఖాస్తును పరిశీలించిన ఉన్నతాధికారులు, ఆయన వీఆర్ఎస్ దరఖాస్తుకు ఆమోదముద్ర వేశారు. త్వరలోనే ఆయన భారత రాష్ట్ర సమితిలో చేరనున్నట్లు తెలుస్తోంది. బీఎస్పీ తెలంగాణ అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్, వైసీపీ ఎమ్మెల్యే వరప్రసాద్, సీబీఐ మాజీ జేడీ లక్ష్మినారాయణ, ఐఆర్ఎస్ అధికారిగా పని చేసిన ఏపీ మున్సిపల్ మంత్రి ఆదిమూలపు సురేష్, మాజీ టీఎన్జీవో అధ్యక్షులు స్వామిగౌడ్, ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఐఏఎస్ అధికారి రామాంజినేయులు ఇలా చెప్పుకుంటూ పోతే జాబితా చాంతాడంతా ఉంది. మొన్నటి వరకు ఏపీలో ఐఏఎస్ అధికారులుగా పని చేసిన విజయ్ కుమార్, కరికాళవళవన్ రాజకీయాల్లోకి వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నారు. విజయ్ కుమార్, కరికాళవళవన్ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. వీరిలో కొందరు స్వచ్ఛందంగా మిగతా 2లో..

## ప్రజానాడి




## ఎన్నికల వేళ

# భారీగా చేరికల పర్వం



- కాంగ్రెస్, బిజెపిల నుంచి భారీగా అధికారపార్టీలోకి
- మంత్రులు కెటిఆర్, హరీశ్‌రావుల సమక్షంలోనే ఎక్కువగా చేరికలు
- బిఆర్ఎస్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకొద్దాం
- కెసిఆర్ నాయకత్వమే రాష్టానికి శ్రీరామ రక్ష : జిట్టా బాలకృష్ణారెడ్డి

వివరాలు 3లో..

## కరెంట్ కష్టాలే ఉద్యమం రాజేశాయి

(మొదటిపేజీ తరువాయి)

తల్లే దయ్యం అయినాక పిల్ల ఎట్ల బతుకుతది అని ప్రశ్నించాను. ముఖ్యమంత్రే స్వయానా తెలంగాణకు పెట్టుబడులు రావు అని చెప్పిన తర్వాత.. పెట్టుబడులు ఎలా వస్తాయని ప్రశ్నించాను. మీ ఉద్దేశం ఏంది.. రావొద్దు అనా..? బెదిరించుడా? అని అడిగాను. ఇది పొరపాటు.. ఇలా మాట్లాడొద్దని జగడం కూడా పెట్టుకున్నాను. తెలంగాణ అంటే ఒక లెక్క, లక్ష్యం, వాయిస్, నాయకుడు లేని పరిస్థితి అని కేసీఆర్ వివరించారు. నాడు ఎన్నికలు రాగానే.. రాయలసీమ, ఉత్తరాంధ్రకు టికెట్లు ముందు ఇచ్చేవారని కేసీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ దగ్గర ఉంటదనే నెపంతో లాస్ట్‌కు ఇచ్చేవారు. ఓ ఎలక్షన్ల మా నాన్న చనిపోతే నేను టికెట్ కోసం పోలేదు. అప్పుడు ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు. మీ టికెట్ ÷నైల్ అయిందంట.. వచ్చి ఫారాలు తీసుకొని వెళ్లమని ఫోన్ కాల్ వచ్చిందని డీఎస్పీ వచ్చి నాకు చెప్పిండు. తెల్లారగానే హైదరాబాద్ వచ్చాను.. నాచారం స్టూడియోలో ఫారాలు ఇస్తున్నారంటే అక్కడికి వెళ్లాను. అక్కడ అందరు తెలంగాణ వారే ఉన్నారు. రాష్ట్ర స్థాయి నాయకులు, మంత్రులు, ఎమ్మెల్యేలు ఉన్నారు. దేవుడి మెట్ల వద్ద బిచ్చగాళ్లు కూర్చున్నట్టు కూర్చున్నరు. చాలా బాధ కలిగింది. ఇది ఏం పద్ధతి అని.. టెంటు వేసి నాలుగు కుర్చీలు వస్తే.. సరిపోయేది కదా అని అనుకున్నాను. సేం బిచ్చగాళ్ల సీనే కనిపిందని కేసీఆర్ తెలిపారు. ఇక మా నాన్న చనిపోవడంతో నన్ను పరామర్శించేందుకు మా ఇంటికి సాయంత్రం 22 మంది ఎమ్మెల్యేలు వచ్చారని కేసీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ కోసం పోదామని చెప్పిన. అప్పుడు వారు ఉన్న ఉద్యోగాలు పోతాయి తప్ప తెలంగాణ రాదు అని నిరాశతో మాట్లాడారు. సిద్దిపేట ఎమ్మెల్యే అయి తిరుగుతున్నాను. ప్రతి ఊర్లో కరెంట్ సమస్యలపై దరఖాస్తులు వచ్చాయి. ట్రాన్స్‌ఫార్మర్ స్కీం కింద బాయికి మూడు, నాలుగు వేలు జమ చేసి లంచాలు ఇచ్చి ట్రాన్స్‌ఫార్మర్ల కోసం ఎదురు చూసే పరిస్థితి. రైతులకు సంబంధించిన 80 లక్షలు పైరవీకారుల వద్ద ఉన్నట్లు తేలింది. దాంతో అప్పుడున్న విద్యుత్ అధికారిని పిలిచి అడిగాను. కరెంట్ సమస్య పోవాలంటే, పాలసీ నిర్ణయం ముఖ్యమంత్రి స్థాయిలో జరగాలన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు పెంచాలి, తీగలు ఇవ్వాలి, కొత్త సబ్ స్టేషన్లు ఇవ్వాలి. కొంత స్లాబ్‌లు ఇస్తే.. తెలంగాణ రైతాంగం బతుకుతది అని కరెంట్ అధికారి చెప్పారు. దాంతో నేనే 27 మంది ఎమ్మెల్యేలతో సంతకాలు చేయించి, ఎన్టీ రామారావు వద్దకు పోయినా. ఆయన విద్యుత్ అధికారులతో మాట్లాడారు. స్తంభాలు పెంచుతాం, వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు ఇస్తాం.. కానీ బిల్లులకు స్లాబ్‌లు మాత్రం ఇవ్వను అని విద్యుత్ అధికారి తాతారావు చెప్పారు. ఇక నేను మొండి పట్టు పడితే.. ఇంకో అధికారిని పిలిపించి సీఎం మాట్లాడిండు.. ఎమ్మెల్యేలు చెప్పిందే కరెక్ట్.. ఒక పరిశ్రమ అక్రమంగా తీసుకునే కరెంట్‌ను అరికట్టి స్లాబ్‌లు ఇవ్వొచ్చని సూచించారు. అలా స్లాబ్‌లు తెచ్చిందే నేనే అని కేసీఆర్ స్పష్టం చేశారు.నాడు కరెంటు బిల్లులు పెంచం అని చెప్పి చంద్రబాబు మోసం చేశారని కేసీఆర్ తెలిపారు. నేను మంత్రిగా ఉన్న టైంలో సీఎం చంద్రబాబు కేబినెట్‌లో మాట్లాడుతూ.. విద్యుత్ స్లాబ్‌ను రూ. 85కు పెంచాలని చెప్పిండు. తెలంగాణ రైతులు బతకకుండా వెళ్లిపోవాల్నా.. దేశంలో ఉండకుండా వెళ్లిపోవాల్నా అని అడిగాం. గంటన్నర సేపు కేబినెట్ మీటింగ్‌లో చర్చ జరిగింది. ఒప్పుకోమని కొట్లాడితే.. ఆఖరికి రూ. 35కు తెచ్చిండు. మళ్లా పెంచొద్దని కండీషన్ పెట్టాను. నేను మంత్రిగా ఉన్నాను. ఇక గజ్వేల్‌లో జరిగిన మీటింగ్‌లో చంద్రబాబుతో అదే విషయాన్ని చెప్పించాను. స్లాబ్ రూ. 35 చేసినం.. ఇక పెంచమని చంద్రబాబు మాటిచ్చిండు. కానీ 1999 ఎన్నికలు కాగానే ఎవర్ని మాట్లాడినివ్వకుండా విద్యుత్ ఛార్జీలు పెంచి, ఏడాదికి 15 శాతం పెరుగుతదని చెప్పాడు. నాకు కోపం వచ్చి బహిరంగ లేఖ రాశాను. చూస్తూ చూస్తూ మా ప్రజలను చంపేస్తుంటే మౌనంగా మాట్లాడకుండా ఉండలేం. మీ ప్రతిపాదన వెనక్కి తీసుకోవాలని, లేకపోతే ఈ సమైక్య రాష్ట్రంలో తెలంగాణకు న్యాయం జరగదు అని నమ్మి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి పోతాను అని చెప్పాను. వెనక్కి తీసుకోలేదు. రైతులు నిరసన వ్యక్తం చేసేందుకు వస్తే బషీర్‌బాగ్‌లో పట్టపగలే ఉదయం 11 గంటలకు వారిపై కాల్పులు జరిపి రైతులను బాబు పొట్టనపెట్టుకున్నాడు అని కేసీఆర్ తెలిపారు.తదనంతరం కొందరితో మాట్లాడి ఉద్యమానికి శ్రీకారం చుట్టాను అని కేసీఆర్ తెలిపారు. అనేక అవరోధాలు అధిగమించి, పోరాటాలు చేసి తెలంగాణ సాధించుకున్నాం. మీ అందరితో మనవి చేసేది ఒక్కటే.. గజ్వేల్ అభివృద్ధి అయింది అంటే అయింత ముఖం కొడుతది.. దిష్టి కొడుతది మనకు. కావాల్సింది చాలా ఉంది.. జరగాల్సి ఇంకా ఉంది. ఎందుకంటే రాజకీయ నాయకులు ఎప్పుడు కూడా రిలాక్స్ కావొద్దు. ఇంకేం కావాలో ఆలోచించాలి తప్ప.. అయినదాంతో సంతృప్తి పడొద్దు. సాధించిన దానితో సంతృప్తి పడి సంబురాలు చేసుకోవడం కాదు.. భవిష్యత్‌ను ఇంకా మార్గనిర్దేశనం చేసుకోవాలి. ఇంకేం చేయాలో ఆలోచించాలి. జరిగింది మీ కండ్ల ముందే ఉంది డబ్బా కొట్టుకోవాల్సిన అవసరం లేదు అని కేసీఆర్ పేర్కొన్నారు.

## ప్రజా తెలంగాణ కోరుకుంటే.. దొరల తెలంగాణ వచ్చింది

(మొదటిపేజీ తరువాయి)



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన విజయభేరీ బస్సు యాత్ర మూడో రోజు మరింత జోష్‌తో సాగింది. జగిత్యాలలో యాత్రలో పాల్గొన్న ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ.. బీఆర్ఎస్ ప్రభుత్వంపై మరోసారి మండిపడ్డారు. ఈసారి దొరల తెలంగాణకు.. ప్రజల తెలంగాణకు మధ్యే ఎన్నికలని పునరుద్ఘాటించారు. తెలంగాణకు కేసీఆర్ నియంతలా, రాజులా వ్యవహరిస్తున్నారని ఆక్షేపించారు. పసుపు రైతులకు గిట్టుబాటు ధర వచ్చేలా చూస్తామన్నారు. ఈ క్రమంలోనే ప్రజలతో తమ పార్టీకి ఉన్న ప్రేమానుబంధాలు దశాబ్దాల నాటివని ఆయన పేర్కొన్నారు. నెహ్రూ, ఇందిరా, రాజీవ్‌ల కాలం నుంచి ప్రజలతో తమకు మంచి అనుబంధం ఉందని రాహుల్ తెలిపారు. ఇక్కడితో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రాహుల్ గాంధీ విజయభేరీ బస్సు యాత్ర ముగిసింది. కోరుట్ల, మెట్ పల్లి పట్టణాల్లో ప్రజలకు అభివాదం చేస్తూ సాగింది. నిజామాబాద్ జిల్లాలో రాహుల్ విజయభేరీ యాత్ర ప్రవేశించింది. రాహుల్ యాత్రకు ప్రజలు సాదరంగా ఆహ్వానించారు. కాగా.. జగిత్యాల, కొండగట్టులో రాహుల్ గాంధీ బస్సు యాత్ర సాగింది. ఈ సందర్భంగా ఆసక్తికర దృశ్యం చోటుచేసుకుంది.ప్రజలతో మమేకమవుతూ రాహుల్ గాంధీ కొండగట్టు పట్టణంలో రోడ్డు పక్క తోపుడు బండిపై దోశలు కాల్చారు. పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, స్థానిక కాంగ్రెస్ నేతలు కూడా రాహుల్ గాంధీ వెంట ఉన్నారు. అలాగే మసాలా దోశ తింటూ అక్కడి వారితో రాహుల్ ముచ్చటించారు. రాహుల్ గాంధీ రోడ్డు పక్క తోపుడు బండిపై మసాలా దోశ కాల్చడం ఆసక్తికరంగా మారింది. దీన్ని తమ కెమరాల్లో బంధించేందుకు మీడియా ప్రతినిధులు పోటీపడ్డారు. అనంతరం జగిత్యాలలో కార్నర్ మీటింగ్‌లో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. కొండగట్టు పట్టణంలో మసాలా దోశ కాల్చిన రాహుల్ గాంధీ.. రామప్ప ఆలయాన్ని దర్శించుకుని తెలంగాణ పర్యటనకు రాహుల్ గాంధీ శ్రీకారం చుట్టారు. రాహుల్ గాంధీతో పాటు ఆయన సోదరి ప్రియాంక గాంధీ కూడా రామప్ప ఆలయాన్ని బుధవారంనాటు దర్శించుకున్నారు. అనంతరం ములుగులో జరిగిన బహిరంగ సభలో వారు ప్రసంగించారు. తెలంగాణ పర్యటనలో భాగంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పెద్దపల్లి, కరీంనగర్‌లో నిర్వహించిన సభల్లో గురువారంనాడు పాల్గొన్నారు. తెలంగాణకు వస్తే తనకు చాలా సంతోషంగా ఉంటుందని, ఈ ప్రాంతంతో తన అనుబంధం కుటుంబంతో ఉన్నటువంటిదని రాహుల్ గాంధీ పెద్దపల్లి విజయభేరీ సభలో అన్నారు. అధికారంలోకి రాగానే తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు కాంగ్రెస్ కృషి చేస్తుందని రాహుల్ గాంధీ ప్రజలకు హామీ ఇచ్చారు. తెలంగాణ ఎన్నికలు దొరల తెలంగాణ, ప్రజల తెలంగాణ మధ్య జరుగుతున్న పోరాటంగా అభివర్ణించారు.కాంగ్రెస్ సునామీలో ప్రత్యర్థులు కొట్టుకుపోతారంటున్నారు రాహుల్‌గాంధీ. తెలంగాణలో కాంగ్రెస్ గాలి వీస్తోందని ధీమాగా చెబుతున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను అమలుచేసి తీరుతామంటున్నారు రాహుల్. ప్రచారంలో భాగంగా రాహుల్ గాంధీ కరీంనగర్‌లో పాదయాత్ర చేపట్టారు. పార్టీ శ్రేణులు ఆయన వెంట నడిచారు. ఆ తర్వాత కరీంనగర్ రాజీవ్ చౌక్‌లో బస్సు పైనుంచి మాట్లాడారు. %దీ=ూ-దీఖీ%- మజ్లిస్ పరస్పరం సహకరించుకుంటాయని రాహుల్ అన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్‌ను, ఢిల్లీలో బీజేపీని గద్దె దించాలని రాహుల్ పిలుపునిచ్చారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచార పర్వం హోరాహోరీగా సాగుతోంది. అధికార బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీల మధ్య హోరాహోరీ నెలకొంటోంది. తెలంగాణలోని 119 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో నవంబరు 30న పోలింగ్ నిర్వహించి.. డిసెంబరు 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

# మధ్యవర్తిత్వంతో పరిష్కరించుకోండి

- **మధ్యవర్తిత్వంతో పరిష్కరించుకోండి**
- **తెలంగాణ-ఏపీ మధ్య విద్యుత్ బకాయిలపై హైకోర్టు తీర్పు**

హైదరాబాద్,అక్టోబర్20 : విద్యుత్ బకాయిల విషయంలో వివాదాన్ని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్యవర్తిత్వంతో పరిష్కరించుకోవాలని హైకోర్టు తీర్పుచెప్పింది. బకాయిలు 3,441.78 కోట్లు చెల్లింపుల్లో జాప్యం చేసినందుకు.. సర్‌చార్జీ తదితరాలు 3,315.14కోట్లు కలిపి మొత్తం 6,758.92 కోట్లను 30 రోజుల్లో చెల్లించాలని.. తెలంగాణ ప్రభుత్వానికి గతఏడాది కేంద్రం జారీచేసిన ఆదేశాలను హైకోర్టు కొట్టివేసింది. .తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు, తెలంగాణ ప్రభుత్వం వేర్వేరు పిటిషన్లు దాఖలుచేశాయి. ఆ పిటిషన్లపై వాదనలు విన్న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ శ్రవణ్‌కుమార్‌లతో కూడిన ధర్మాసనం 65 పేజీల తీర్పు వెలువరించింది. వివాదం.. రెండు రాష్ట్రప్రభుత్వాల నియంత్రణలో ఉన్న సంస్థలకు సంబంధించినదన్న హైకోర్టు.. సామరస్యపూర్వకంగా ముఖ్యంగా మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవడం అవసరమని అభిప్రాయపడింది. వివాదాలు వస్తే విద్యుత్ కొనుగోలు ఒప్పందాల్లోని నిబంధనల ప్రకారం తొలుత చర్చలతో.. ఆ తర్వాత ఆర్బిట్రేషన్ ద్వారా పరిష్కరించుకోవాలి. అందుకు ఏపీ ఈఆర్?సిని సంప్రదించవచ్చని ఉంది. అంటే రెండు రాష్ట్రాల విద్యుత్ సంస్థల మధ్య.. తలెత్తే వివాదాల పరిష్కారానికి ప్రత్యామ్నాయ సంస్థ ఉన్నట్లే కదా అని హైకోర్టు వ్యాఖ్యానించింది. వివాద పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యామ్నాయ సంస్థను ఆశ్రయించకుండా.. పునర్విభజన చట్టంలోని సెక్షన్ 92 కింద నేరుగా కేంద్ర ప్రభుత్వాన్ని ఆశ్రయించిందని పేర్కొంది. బకాయిలను సర్దుబాటు చేయరాదని.. తెలంగాణ వైద్యారోగ్య శాఖకు ఆంధ్రప్రదేశ్ నుంచి 12 వేల 500 కోట్లు రావాల్సి ఉందని.. కేంద్రానికి వేర్వేరుగా లేఖలు రాసిందని వివరించింది బకాయిలను తెలంగాణ సంస్థలు అంగీకరించినట్లయితే చెల్లిపులకు పట్టుపట్టవచ్చు. తెలంగాణ అంగీకరించనందున ఆ రాష్ట్రానికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోరాదని హైకోర్టు ధర్మాసనం అభిప్రాయపడింది. :పునర్వభజన చట్టంలోని సెక్షన్ 92 ప్రకారం మార్గదర్శకాలు జారీచేసేందుకు కేంద్రానికి అధికారాలు ఉంటాయని హైకోర్టు పేర్కొంది. ఐతే చట్టప్రకారం పారదర్శకంగా న్యాయంగా వ్యవహరించాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందని వివరించింది. ఏకపక్షంగా ఉతర్వులు ఇవ్వడం సరికాదని సూచించింది. సెక్షన్ 92లో సహజ న్యాయసూత్రాలకు మినహాయింపు లేదన్న న్యాయస్థానం.. బకాయిలు చెల్లించాలంటూ కేంద్రం అలోచనారహితంగా ఉత్తర్వులు జారీ చేసిందని పేర్కొంది. ఏపీ ముఖ్యమంత్రి రాసిన లేఖ ఆధారంగా కేంద్రం నిర్ణయం తీసుకుందన్న న్యాయస్థానం.. బకాయిలపై సమావేశాలు జరిగినా ఎంత మొత్తం చెల్లించాలని తేల్చలేదని గుర్తుచేసింది. ఉత్తర్వులు జారీచేసే



ముందు.. తెలంగాణకు ఎలాంటి నోటీస్ జారీ చేయకపోవడం సరికాదని అభిప్రాయపడింది. విద్యుత్ వినియోగానికి తెలంగాణ విద్యుత్ సంస్థలు సొమ్ము చెల్లించాలనడంతో సందేహం లేదన్న కోర్టు... ఎంతమొత్తం చెల్లించాలన్న అంశంపై తెలంగాణ వాదన వింటే బాగుండేదని పేర్కొంది. బకాయిలు విద్యుత్ సంస్థలకు చెందిన అంశంకాగా.. అందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని బాధ్యత వహించాలనడం సరికాదని హైకోర్టు అభిప్రాయపడింది. రెండు రాష్ట్రాలు మధ్యవర్తిత్వం ద్వారా ఆ వివాదాన్ని పరిష్కరించుకోవాలని హైకోర్టు సూచించింది.

## సిద్దిపేటకి రైలు ఇచ్చిన ఘనత ప్రధాని మోడీదే

- **అవినీతి అనే పదానికి కవల పిల్లలు కాంగ్రెస్, బీఆర్ఎస్**
- **కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ**

హైదరాబాద్,అక్టోబర్20 : సిద్దిపేటకి రైలు ఇచ్చిన ఘనత ప్రధాని మోడీదే అని కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ సంచలన వ్యాఖ్యలు చేశారు. అవినీతి అనే పదానికి కవల పిల్లలు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే బీఆర్ఎస్ కి ఓటేసినట్టే అన్నారు. కేసీఆర్, రాహుల్ గాంధీ తెలంగాణ గల్లీల్లో కొట్లాడుతారన్నారు. ఢిల్లీలో కలిసి అలయ్ బలయ్ చేసుకుని చీకటి ఒప్పందాలు చేసుకుంటారు. సిద్దిపేటకి రైలు ఇచ్చిన ఘనత ప్రధాని మోడీది అన్నారు. దళిత బంధు పథకంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు 30 శాతం కమిషన్ తీసుకుంటున్నారని స్వయంగా సీఎం కేసీఆరే చెప్పారని తెలిపారు. కేసీఆర్ ని ఓడించండి..బీజేపీని గెలిపించండని కోరారు. నీళ్లు, నిధులు, నియామకం కోసం తెలంగాణ ఉద్యమం జరిగిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకి అడ్డగోలుగా వ్యయం పెంచి పూర్తి చేశారన్నారు. అయినా కూడా 60 శాతం భూములకు నీళ్లు అందడం లేదని మండిపడ్డారు. ఈ పదేళ్ళలో 5 లక్షల కోట్ల అప్పు చేసింది తెలంగాణ ప్రభుత్వం అని కీలక వ్యాఖ్యలు చేశారు. నియామకాల విషయంలో తెలంగాణ యువతకి అన్యాయం చేసి తన కుటుంబంలో మాత్రం అందరికి ఉద్యోగాలు ఇచ్చారన్నారు. సీఎం కేసీఆర్ చెప్పిందొకటి



చేసేదొక్కటని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఎక్కడ పేదలకు ఇవ్వలేదన్నారు. ప్రధాని మోడీ అవాస్ యోజన పథకం కింద పేదలకు ఇళ్ళు కట్టించారన్నారు. పేపర్ లీకులతో యువత జీవితాలని చీకటిలో పడేశారన్నారు. సిద్దిపేట, కరీంనగర్, వరంగల్ పట్టణాలను స్మార్ట్ సిటీలుగా చేయడానికి మోడీ ప్రభుత్వం వేల కోట్ల రూపాయల నిధులు ఇచ్చిందని తెలిపారు. టెక్స్ టైల్ పార్క్ ఇస్తామని కెసిఆర్ ఇవ్వలేదని, ప్రధాని మోడీ మంజూరు చేశారని అన్నారు. రాష్ట్రంలో జరిగిన అనేక కుంభకోణాల్లో కేసిఆర్ హస్తం ఉందని కీలక వ్యాఖ్యలు చేశారు. మోసం చేసే కెసిఆర్ వైపా.. అభివృద్ధి చేసే మోడీ వైపు ఉందామా ప్రజలు ఆలోచన చేసుకోవాలని తెలిపారు. రామగుండం ఫర్టిలైజర్ కంపెనీ ఓపెన్ చేసి ఎరువుల కొరతను తీర్చిన ఘనత మోడిది అని తెలిపారు.

## కాంగ్రెస్ విజయభేరి యాత్ర జగిత్యాలలో రాహుల్ సభ

(మొదటిపేజీ తరువాయి)

బలహీన వర్గాల జనాబా వెలికి రావటం మోడీకి, కెసిఆర్ కు ఇష్టం లేదు.. భారత దేశాన్ని అగ్రవర్ణాలకు చెందిన 90 శాతం ఐ.ఎ.ఎస్. లు పాలిస్తున్నారని అన్నారు. ఎందుకు కుల గణన చేయించడం లేదు. ఐ ఎ ఎస్ అధికారుల్లో బలహీన వర్గాల ప్రజలు ఎంత మంది. ఉన్నారు..ప్రజల ఆలోచించండి. వాస్తవాన్ని గ్రహించండని అన్నారు. కేవలం 5 శాతం బడ్జెట్ మాత్రమే కేటాయిస్తున్నారు దేశంలో ఐదు శాతమే ఓ బీసీ లు వున్నారా.. అని ప్రశ్నించారు. 50 శాతం బలహీన వర్గాల ప్రజలు ఉన్నారు. సామాన్యుల హక్కులు, డబ్బులు ఆదాని బ్యాంక్ లోకి పోతున్నాయని అన్నారు. కుల గణన చేయడానికి మోడీ అడ్డుకుంటున్నారని, కాంగ్రెస్: అధికారంలోకి రాగానే బలహీన వర్గాల గణన చేపడుతాం.. తెలంగాణ రాష్ట్రంలో బలహీన వర్గాల కుల గణన చేపట్టి జనా మేరకు హక్కులు కల్పిస్తామన్నారు. కుల గణన తో ఎక్కడ మోసం జరుగుతుందో తెలుస్తుందని, తెలంగాణ ప్రజల స్వప్నం నిజం చేసేందుకు ముందుగా కుల గణన చేపడతామూరు.

## అభ్యర్థుల జాబితాపై కసరత్తు కొనసాగుతుంది



- **అభ్యర్థుల జాబితాపై కసరత్తు కొనసాగుతుంది**
- **గెలుపు గుర్రాలకి సీట్లు ఇవ్వబోతునన్నాం**
- **బిజెపి కేంద్ర ఎన్నికల కమిటీ సభ్యులు లక్ష్మణ్**

హైదరాబాద్,అక్టోబర్20 : సీఈసీ లో మధ్యప్రదేశ్, రాజస్థాన్ లిస్టు తో పాటు తెలంగాణ లిస్టు కూడా ఫైనల్ చేస్తామని బిజెపి కేంద్ర ఎన్నికల కమిటీ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ క్లారిటీ ఇచ్చారు. బీజేపీ తెలంగాణ అభ్యర్థుల జాబితాపై కసరత్తు కొనసాగుతుందన్నారు. సాయంత్రం బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశం నిర్వహించనున్నాట్లు తెలిపారు. సీఈసీలో మధ్యప్రదేశ్, రాజస్థాన్ లిస్టు తో పాటు తెలంగాణ లిస్టు కూడా ఫైనల్ చేస్తామని క్లారిటీ ఇచ్చారు. ఇప్పటికే తెలంగాణ అభ్యర్థుల జాబితా పై పూర్తిస్థాయి కసరత్తు జరిగిందన్నారు. గెలుపు గుర్రాలకి సీట్లు ఇవ్వబోతున్నామని స్పష్టం చేశారు. బీసీ ఎజెండాతో తెలంగాణ ఎన్నికల్లో బరిలోకి దిగుతామన్నారు. ఇతర అన్ని పార్టీలు బీసీలను ఓటు యంత్రాలుగా మాత్రమే చూస్తున్నారని తెలిపారు. బీసీలకు రాజ్యాధికారాన్ని కల్పించే దిశగా బీజేపీ ప్రయత్నం చేస్తుందని అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ కంటే మించి బీసీలకు టికెట్లు ఇవ్వబోతున్నామని తెలిపారు. ఏ అవకాశం అయినా బీజేపీ లోనే సాధ్యమవుతుందన్నారు. ఎంపీలు సైతం పోటీ చేసే అంశం పైన చర్చలు సాగుతున్నాయని, గెలుపు గుర్రాలే మా ప్రాతిపదిక అని స్పష్టం చేశారు.బీజేపీ రాష్ట్ర ఎన్నికల ఇంచార్జి ప్రకాశ్ జవదేకర్ నివాసంలో రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు గురువారం సమావేశమయ్యారు. అనేక సమావేశాలు నిర్వహించి చర్చలు జరిపారు. ఈ సమావేశంలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, పార్లమెంటరీ బోర్డు సభ్యుడు కె. లక్ష్మణ్, పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జిలు సునీల్ బన్సాల్, తరుణ్ చుగ్ పాల్గొన్నారు. వీరితో పాటు జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, బీజేపీ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఇందులో ప్రధాన నేతలు పోటీ చేసే నియోజకవర్గాలు, సామాజిక వర్గాల వారీగా సీట్ల కేటాయింపు, మెజారిటీ ప్రజలు టికెట్ ఆశిస్తున్న స్థానాలు వీటిపై చర్చ జరిగింది. ఆ తర్వాత కోర్ కమిటీ సభ్యులు జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను పలుమార్లు కలిశారు. ఈ సమావేశాల అనంతరం గురువారం రాత్రి నడ్డా నివాసంలో కమిటీ మరోసారి సమావేశమైన విషయం తెలిసిందే..

## ఎట్టికైనా, మట్టికైనా మనోడో కావాలి

(మొదటిపేజీ తరువాయి)

ఆకాంక్షలను మొదటి నుంచి అణిచివేసింది కాంగ్రెస్సే. బీసీ జన గణన చేయాలని అడిగితే మోదీ పెడచెవిన పెట్టారు. తెలంగాణ ప్రజల్ని గుజరాతీ విముక్తి చేస్తాడని మోదీ అన్నారు. తెలంగాణలో తాము ఏం చేయలేదని ఓడిస్తారు..?సాగు,తాగునీరు,రైతుబంధు, రైతు బీమా, కల్యాణలక్ష్మి ఇస్తున్నామన్నారు. అన్నిరం గాల్లో దేశంలోనే అగ్రగామిగా ఉన్నాం. అన్ని కుల వృత్తులవారినిఅభివృద్ధిచేస్తున్నాం. తెలంగాణలో ప్రజలంతా అన్నదమ్ముల్లా కలిసి మెలిసి జీవిస్తున్నాం.ముదిరాజ్ బిడ్డలకు గౌరవం ఇచ్చి ఒది సీఎం కేసీఆర్. కేసీఆర్ ఏకు మేకు అయి తడని కాంగ్రెస్, బీజేపీకి భయం పట్టుకుంది. కాంగ్రెస్‌ కు ఐదారుగురు ముఖ్యమంత్రులు దొరి కినా, ఓటర్లు దొరకడం లేదు. మళ్లీ కేసీఆరే ముఖ్యమంత్రి అయితడని కేటీఆర్ స్పష్టం చేశారు.

## గరిష్ట స్థాయికి వడ్డీ రేట్లు

- **ప్రస్తుత ఆర్థిక విధాన రూపకల్పన సంక్లిష్టంగా మారింది**
- **ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడి**



న్యూఢిల్లీ,అక్టోబర్20 : ద్రవ్యోల్బణం కట్టడికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తీసుకున్న కఠిన మానిటరీ పాలసీ నిర్ణయాల మూలంగా వడ్డీ రేట్లు గరిష్ట స్థాయికి చేరుకుంది. అయితే, ఇవి ఎంత కాలం ఉంటాయనే దానిపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత్ దాస్ కీలక కామెంట్స్ చేశారు.అయితే, ప్రస్తుత ఆర్థిక విధాన రూపకల్పన సంక్లిష్టంగా మారిందని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు. 2023లో ఇప్పటి వరకు పాలసీ రేట్లపై ఆర్బీఐ విరామం కొనసాగించిందని అన్నారు. ప్రస్తుతం వడ్డీరేట్లు అధికంగానే ఉన్నాయని, అవి ఇంకెంత కాలం కొనసాగుతాయో చెప్పలేమని తెలిపారు. ఇవాళ జరిగిన ఓ సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భౌగోళిక రాజకీయ అనిశ్చిత పరిస్థితులు తోడవ్వడంతో ద్రవ్యోల్బణం కట్టడికి కేంద్ర బ్యాంకులన్నీ వడ్డీ రేట్లు పెంచేశాయి. ఈ క్రమంలో ఆర్బీఐ సైతం గతేడాది మే నెల నుంచి దాదాపు 250 బేసిస్ పాయింట్ల మేర రెపోరేటును కూడా పెంచింది. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి మాత్రం వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పు చేయలేదు అని ఆర్బీఐ తెలిపింది. అయితే, ఇప్పటికే రెపో రేటు 6.50 శాతానికి చేరింది. ఈ రేట్లు ఎంతకాలం స్థిరంగా ఉంటాయో అప్పుడే చెప్పలేమని, కాలమే దానికి సమాధానం చెప్పాల్సి ఉంటుందని ఆయన చెప్పారు. ప్రపంచ వృద్ధిలో మందగమనం, ద్రవ్యోల్బణం లాంటి సవాళ్లు ఉన్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ స్థిరంగా ఉందని శక్తికాంత్ దాస్ తెలిపారు. ఆహార ద్రవ్యోల్బణంలో అనిశ్చితి నెలకొందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలి.. ఆర్బీఐతో సహ సెంట్రల్ బ్యాంకులు ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడుకోవడంలో బాధ్యత వహించాలని శక్తికాంత్ దాస్ సూచించారు. ప్రస్తుతం.. క్రూడాయిల్ ధర పెరుగుదల, బాండ్ల రాబడి పెరగడం లాంటి తాజా సవాళ్లు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కలవరపెడుతున్నాయని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ చెప్పుకొచ్చారు. ఎటువంటి విపత్కర పరిస్థితుల్లో ఐనా బ్యాంకులు కనీస మూలధన అవసరాలను తీర్చగలవని చెప్పారు. పూర్తి ఆర్థిక సంవత్సరానికి గాను జీడీపీ వృద్ధి రేటు 6.5 శాతంగా నమోదు కావొచ్చని ఆయన అంచనా వేశారు. ఇంకా రూ.10వేల కోట్ల విలువైన రూ.2వేల నోట్లు వెనక్కి రావాల్సి ఉందని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ వెల్లడించారు.

## అధికాపార్టీ వైపు అధికారుల మోజు

ఉద్యోగాలకు రాజానామా చేస్తే, మరికొందరు రిటైర్ మెంట్ అయ్యాక రాజకీయాల్లోకి ప్రవేశించారు. సీఐగా పని చేసిన గోరంట్ల మాధవ్ వైసీపీ తరఫున హిందూపురం ఎంపీగా పోటీ చేసి విజయం సాధించారు. తెలంగాణ ఎక్సైజ్ మంత్రి శ్రీనివాస్ గౌడ్ టీఎన్జీవో అధ్యక్షుడిగా పని చేశారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన మహబూబ్ నగర్ నుంచి పోటీ చేశారు. 2014, 2018 ఎన్నికల్లో వరుసగా గెలుపొందారు. ముచ్చటగా మూడోసారి పోటీ చేస్తున్నారు. సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ విశాఖ పార్లమెంట్ స్థానం నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసినా సక్సెస్ కాలేకపోయారు. ఏపీ మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేశ్ ఐఆర్ఎస్ ఉద్యోగానికి రాజీనామా చేసి వైసీపీలో చేరారు. 2014, 2019 ఎన్నికల్లో గెలుపొందారు. జగన్మోహన్ రెడ్డి కేబినెట్ లో మంత్రిగా పని చేస్తున్నారు.



## పలువురు ఐపీఎస్ అధికారులకు పోస్టింగ్స్

హైదరాబాద్,అక్టోబర్20 : రాష్ట్రంలో పలువురు ఐపీఎస్ అధికారులకు పోస్టింగ్స్ ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. టీఎస్‌పీఎస్‌ఏ జాయింట్ డైరెక్టర్‌గారంగనాథ్, డిప్యూటీ డైరెక్టర్‌గా రాజేంద్ర ప్రసాద్,సీఐడీఎస్పీగా శ్రీనివాస్ రెడ్డి, గ్రే హౌండ్స్‌ఎస్పీగా వెంకటేశ్వర్లు, సౌత్ వెస్ట్ జోన్ డీసీపీగా నితికాపంత్,సౌత్‌ఈస్ట్‌జోన్‌డీసీపీగారోహిత్ రాజ్, ట్రాఫిక్ డీసీపీగా ఆర్ వెంకటేశ్వర్లు, పెద్దపల్లిడీసీపీగా సునీతా మోహన్‌ను నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## చెరుకు సుధాకం కాంగ్రెస్‌కు రాజీనామా

హైదరాబాద్,అక్టోబర్20 : ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి మరో షాక్ తగిలింది. మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లు ఇప్పటికే జిట్టా బాలకృష్ణారెడ్డి బీఆర్ఎస్‌లో చేరగా..నేడు డాక్టర్ చెరుకు సుధాకం కాంగ్రెస్‌కు రాజీనామా చేశారు. కాంగ్రెస్ పార్టీలో సామాజిక న్యాయం లేదని, టికెట్ల కేటాయింపులో బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తూ అగ్ర వర్ణాలకు ప్రాధాన్యం ఇస్తున్నారని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి రాసిన బహిరంగ లేఖలో పేర్కొన్నారు. నకిరేకల్ టికెట్ విషయంలో అసంతృప్తిగా ఉన్న ఆయన, తన రాజీనామాకు భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఒంటెద్దు పోకడలు కూడా కారణమన్నారు. కాగా, ఒక్కొక్కరుగా పార్టీని వీడుతుండటంతో కాంగ్రెస్ పార్టీకి తలనొప్పిగా మారింది. ఎప్పుడు ఎవరు ఉంటారో ఎవరు పార్టీని వీడుతారో తెలియని అయోమయం నెలకొందని కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు.

## అభివృద్ధి, సంక్షేమ బిఆర్ఎస్‌తోనే సాధ్యం



హైదరాబాద్,అక్టోబర్20 : అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు బీఆర్ఎస్‌తోనే సాధ్యమని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ అన్నారు. శుక్రవారం సనత్ నగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బీఫామ్‌ను సీఎం కేసీఆర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని అమీర్‌పేటలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప గడపలో మంగళ హారతులు పట్టి, నుదుటన తిలకం దిద్ది మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ..చరిత్రలో ఎవరు ఊహించని స్థాయిలో అభివృద్ధి పనులు ముఖ్యమంత్రి కేసీఆ ఆధ్వర్యంలో జరిగాయన్నారు. సనత్‌నగర్ నియోజకవర్గ పరిధిలో 50 సంవత్సరాలలో జరగని అభివృద్ధి పనులు 10 సంవత్సరాలలో చేశామని స్పష్టం చేశారు. ప్రజలు చూపిస్తున్న ప్రేమ, ఆదరాభిమానాలు ఎప్పటికి మరురవలేను. మీ బిడ్డగా ఆశీర్వదించండి. గెలిచాక నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు.

## విజయీభవ కెసిఆర్ సిడిని ఆవిష్కరించిన కెటిఆర్



హైదరాబాద్,అక్టోబర్20 : నంది అవార్డు గ్రహీత, న్యాయవాది లక్ష్మణ్ గంగరాసి రాసిన విజయీభవ కేసీఆర్ పాటని శుక్రవారం ప్రగతి భవన్‌లో మంత్రి కేటీఆర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాతూ..బీఆర్ఎన్ లీగల్ సెల్ న్యాయవాది, లక్ష్మణ్ రాసిన పాట చాలా బాగుందని, ఇలాంటి పాటలు ఇంకా రాయాలన్నారు. ఈ పాటకి నిర్మాతగా వ్యవహరించిన హైకోర్టు అడ్వకేట్ పత్తి ప్రవీణ్ కుమార్, దర్శకుడు అభిలాష్ సీఎచ్, సంగీతం దర్శకుడు సురేష్ బొబ్బిలి, ఎడిటర్ చెన్నూరి శివకుమార్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కళ్యాణ్ రావు చెంగల్వ, హైకోర్టు న్యాయవాదులు జి.వేణుగోపాల్ రావు, ఎమ్.వేణుగోపాల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ టిక్కెట్ల కేటాయింపులో బిసి,ఎస్‌సి, ఎస్టీలకు అన్యాయం



హైదరాబాద్,అక్టోబర్20 :కాంగ్రెస్ పార్టీ టికెట్ల కేటాయింపులో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు అన్యాయం జరిగిందని మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశ్ రావు ఫైర్ అయ్యారు. పారాచుట్ నేతలకు స్థానం కల్పించారని విమర్శించారు. పార్టీలో సుదీర్ఘకాలంగా ఉన్న వారికి అన్యాయం జరుగుతున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ మేరకు ఏఐసీసీ అధినేత మల్లికార్జున ఖర్గే, పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్‌కి ఆయన లేఖ రాశారు. సీట్ల వ్యవహారంలో గందరగోళం నెలకొందని పేర్కొన్నారు. సీట్ల కేటాయింపుపై నిజ నిర్ధారణ కమిటీ వేసి దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలంటే బడుగు, బలహీన వర్గాల నుంచి సీఎం అభ్యర్థిని ప్రకటించాలని అందులో కోరారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల నుంచి ముఖ్యమంత్రి అభ్యర్థి ఉండాలని సూచించారు. అనేక సార్లు ఓడిపోయిన తుమ్మల నాగేశ్వరరావుకు కాంగ్రెస్ సీటు ఇస్తున్నదని విమర్శించారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున పోటీచేసిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు గెలవలేక పోయారని, కాంగ్రెస్ తరఫున ఎలా విజయం సాధిస్తారని ప్రశ్నించారు. ఆదిలాబాద్ జిల్లా బోథ్‌లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావని పేర్కొన్నారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నవారికి టికెట్లు ఇచ్చారని ఆరోపించారు. టికెట్ల వ్యవహారంలో తీవ్ర అన్యాయం జరిగిందని విమర్శించారు.

## చిరుమర్తి సమక్షంలో బిఆర్ఎస్‌లోకి చేరిక



నల్లగొండ-హైదరాబాద్, అక్టోబర్20 : జిల్లాలోని రామన్నపేట పట్టణానికి చెందిన కురుమ సంఘం, హమాలీ సంఘం నుంచి సుమారు 100 మంది ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కురుమ సంఘం ఉపాధ్యక్షుడు ఈతకుల రాజు, హమాలీ సంఘం నాయకులు ఏనుగు నరసింహ, మేట అంజయ్య, మేట మోగులయ్య, రేగు జంగయ్య, బెడద మల్లయ్య, గొరిగే శ్రీ శైలం, ఉట్కురి నరేష్, ఉట్కూరి ఉపేందర్, గదరాజు శంకరయ్య, గుం డాల సత్తయ్య, నాగటి అంజయ్య, నకిరెకంటి గోపాల్, సింగం మల్లయ్య తదితరులు ఉన్నారు. కాగా, నకిరేకల్ మండలం నోముల గ్రా మస్థులు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యని మర్యాద పూర్వకంగా కలిసి నూతనంగా నిర్మించనున్న ముత్యాలమ్మ గుడి నిర్మాణానికి కృషి చేయాలని కోరారు. ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలియజేయాలని కోరారు.

## డీఎస్సీ దరఖాస్తుల గడువు పొడిగింపు

హైదరాబాద్,అక్టోబర్20 : డీఎస్సీ దరఖాస్తుల గడువు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నెల 28వ తేదీ వరకు దరఖాస్తుల గడువును పొడిగిస్తున్నట్లు పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. డీఎస్సీకి ప్రిపేరయ్యే అభ్యర్థుల విజ్ఞప్తుల మేరకు డీఎస్సీ దరఖాస్తుల గడువును పొడిగిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వాస్తవానికి నోటిఫికేషన్‌లో ఇచ్చిన ప్రకారం ఈ నెల 21తో గడువు ముగుస్తుంది. రేపటి వరకు డబ్బులు చెల్లించేందుకు అవకాశం కల్పించగా, 21తో దరఖాస్తుల సమర్పణకు అవకాశం ఇచ్చారు. కానీ ఈ గడువును 28 వరకు పొడిగించారు. రాష్ట్రంలో 5089 టీచర్ పోస్టుల భర్తీకి కొద్ది రోజుల క్రితం నోటిఫికేషన్ వెలువడిన సంగతి తెలిసిందే.

# ఎన్నికల వేళ భారీగా చేరికల పర్వం

- కాంగ్రెస్, బిజెపిల నుంచి భారీగా అధికారపార్టీలోకి
- మంత్రులు కెటిఆర్, హరీశ్‌రావుల సమక్షంలోనే ఎక్కువగా చేరికలు
- బిఆర్ఎస్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకొద్దాం
- కెసిఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామ రక్ష : జిట్టా బాలకృష్ణారెడ్డి



హైదరాబాద్,అక్టోబర్20 : ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో భారీగా అధికార పార్టీ బిఆర్ఎస్‌లోకి బిజెపి, కాంగ్రెస్‌ల నుంచి ఆయా పార్టీల నాయకులు చేరుతున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ నుంచి టిక్కెట్లు ఆశించిన వారికి అక్కడ ఆశించిన స్థాయిలో ఫలితం ఉండకపోవటంతో బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారు. ఎక్కువగా మంత్రులు కెటిఆర్, హరీశ్‌రావుల సమక్షంలో ఈ చేరికలు ఉండటం గమనార్హం. అయితే ఈసారి మళ్లీ బిఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని ఇప్పుడు పార్టీలోకి వచ్చిన వారికి వెంటనే ప్రాధాన్యత లేకపోయిన తరువాత మంచి పదవులు ఇస్తామని హామీ ఇచ్చి పార్టీలోకి చేర్చుకుంటున్నారు. తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి, టీఎన్జీవోల సంఘం అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్ బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ సమక్షంలో బాలకృష్ణారెడ్డి, రాజేందర్ గులాబీ గూటికి చేరారు. వీరిద్దరికి కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిట్టా బాలకృష్ణా రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్‌లోకి తనను ఆహ్వానించినందుకు పార్టీ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేస్తుంటే ఒళ్లు పులకరించింది. సీఎం కేసీఆర్ తనను మనస్ఫూర్తిగా ఆహ్వానించినందుకు ధన్యవాదాలు చెప్పారు. రామన్న, హరీశ్ అన్న నాయకత్వంలో అడుగులో అడుగేసి నడుస్తానని స్పష్టం చేశారు. గౌరవం ఉన్నచోటుకే ఉద్యమకారులంతా రావాలని పిలుపుని చ్చారు. బీఆర్ఎస్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకొద్దామన్నారు. కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష అని జిట్టా బాలకృష్ణారెడ్డి స్పష్టం చేశారు.రావుల చంద్రశేఖర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరిక వనపర్తి జిల్లాకు చెందిన సీనియర్ నాయకులు రావుల చంద్రశేఖర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో రావుల చంద్రశేఖర్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నిరంజన్ రెడ్డి, ఎంపీ రాములు, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీ మందా జగన్నాథంతో పాటు పలువురు నాయకులు ఉన్నారు. రావుల చంద్రశేఖర్ రెడ్డి టీడీపీ తరఫున 1994, 2009 అసెంబ్లీ ఎన్నికల్లో వనపర్తి నియోకవర్గం నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1994లో ఏపీ ప్రభుత్వ విప్‌గా పని చేశారు. రాజ్యసభ సభ్యుడిగా కూడా ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇక్కడి టీడీపీ ముఖ్య నాయకులు వివిధ పార్టీల తీర్థం పుచ్చుకున్నారు. రావుల మాత్రం టీడీపీలోనే కొనసాగుతున్నారు. చంద్రబాబు ఆయనను పొలిట్‌బ్యూరో సభ్యుడిగా కూడా నియమించారు. వనపర్తి జిల్లాలో రావుల చంద్రశేఖర్ రెడ్డికి మంచి పట్టుంది.

- హరీశ్‌రావు ఆధ్వర్యంలో మాజీ జెడ్పిటిసితోపాటు బిజెపి, కాంగ్రెస్ నాయకుల చేరిక
- ఎన్నికల్లో బిఆర్ఎస్సే అధికారంలోకి వస్తుంది : హరీశ్‌రావు

రానున్న ఎన్నికల్లో గెలిచేది ముమ్మాటికీ బీఆర్ఎస్ పార్టీయేనని మంత్రి హరీశ్ రావు స్పష్టం చేశారు. సబ్బండ వర్గాల సంక్షేమం గురించి ఆలోచించిన సీఎం కేసీఆర్‌పై తెలంగాణ ప్రజలకు అపారమైన ప్రేమ ఉందన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఎన్ని ట్రిక్కులు చేసినా హ్యాట్రిక్ కొట్టేది 'కారే' అని చెప్పారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం అల్లాదుర్గ్ మండల మాజీ జెడ్పీటీసీ మమతా బ్రహ్మంతోపాటు పలువురు బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు మంత్రి హరీశ్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. గులాబీ కండువా కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వివిధ సామాజిక ఉద్యమాల్లో పాల్గొన్న బ్రహ్మం ప్రస్తుతం బీజేపీలో వున్నారు. ఆయనతోపాటు మెదక్ జిల్లా యువజన సంఘాల అధ్యక్షుడు సాయిలు, యువజన నాయకులు పవన్, వార్డు మెంబర్ నర్సింహ, యువజన సంఘాల మండల అధ్యక్షులు మహేష్ గౌడ్, బీజేపీ యూత్ అధ్యక్షుడు ఆంజనేయులు, రేగోడ్ మండల బీసీ సంఘ అధ్యక్షులు శేఖర్ బీజేపీ మోర్చ నాయకులు శేఖర్‌తోపాటు 100 మంది కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు.

## మరో అధికారిపై ఈసీ బదిలీ వేటు

### టాస్క్ ఫోర్స్ ఓఎస్డీని ఎన్నికల విధుల నుంచి తప్పిస్తూ ఆదేశాలు

హైదరాబాద్,అక్టోబర్20 : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ మరో పోలీసు అధికారిపై కేంద్ర ఎన్నికల కమిషన్ బదిలీ వేటు వేసింది. టాస్క్ ఫోర్స్ ఓఎస్డీగా పనిచేస్తున్న రాధా కిషన్ రావుని ఎన్నికల విధుల నుంచి తప్పిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల వేళ ఎన్నికల సంఘం తీసుకున్న ఈ నిర్ణయం చర్చనీయాంశంగా మారింది. గత వారం ముగ్గురు నగర పోలీస్ కమిషనర్లు , పది మంది జిల్లా ఎస్పీలు, జిల్లా కలెక్టర్లు సహా పలువురు ఐఏఎస్ అధికారులను ఎన్నికల విధుల నుంచి తప్పించిన కేంద్ర ఎన్నికల సంఘం.. రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి సిఫార్సు మేరకు వారి స్థానంలో కొత్త అధికారులకు పోస్టింగ్ ఇవ్వడం తెలిసిందే. ఈ వ్యవహారం సద్దుమణగక ముందే హైదరాబాద్ లో టాస్క్‌ఫోర్స్ డీసీపీగా పనిచేస్తున్న రాధా కిషన్ రావును ఎన్నికల విధుల నుంచి తప్పిస్తూ ఉత్తర్వులు ఇవ్వడం సంచలనంగా మారింది. హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ డిసిపిగా గత ఏడు సంవత్సరాలుగా రాధా కిషన్ రావు బాధ్యతలు నిర్వహించారు. హైదరాబాదులో అత్యంత కీలకమైన సమయాల్లో ఆయన పోలీసు శాఖలో కీలక బాధ్యతలు నిర్వహించారు. సుదీర్ఘ కాలంగా హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ డిసిపిగా సేవలు అందించారు. మూడు సంవత్సరాల క్రితం పదవీ విరమణ చెందారు. ఆ తర్వాత ఆయన్నిటాస్క్ ఫోర్స్ ఓఎస్డిగా నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దాదాపు రెండు సంవత్సరాలుగా ఈ పదవిలో పనిచేస్తున్న రాధా కిషన్ రావు పదవీకాలం గత నెల ముగిసింది. అయితే తెలంగాణ ప్రభుత్వం ఆయన పదవీకాలాన్ని మరో రెండు సంవత్సరాల పాటు పొడగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. రాధా కిషన్ రావుపై కాంగ్రెస్ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకే ఆయన్ను ఎన్నికల విధుల నుంచి తప్పిస్తూ ఈసీ ఆదేశాలిచ్చినట్లు తెలుస్తోంది. ఎన్నికల ప్రచార పర్వం వేడెక్కిన నేపథ్యంలో పోలీసు శాఖలో మరో కీలక అధికారిని బదిలీ కావడం తీవ్ర చర్చనీయంశమైంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే.. ప్రభుత్వ యంత్రాంగంపై కేంద్ర ఎన్నికల సంఘం ప్రక్షాళన చేపట్టడం తెలిసిందే. వారి పనితీరు, వారిపై తమకు అందిన సమాచారాన్ని పరిగణలోకి తీసుకుని 13 మంది సీపీలు, కమిషనర్లను ఈసీ అక్టోబర్ 12న బదిలీ చేసింది. అలాగే హైదరాబాద్, వరంగల్, నిజామబాద్ పోలీసు కమిషనర్లు, రవాణాశాఖ కార్యదర్శి, ఎక్సైజ్ శాఖ డైరెక్టర్, వాణిజ్య పన్నులశాఖ కమిషనర్ ఈసీ జారీ చేసిన జాబితాలో ఉన్నారు. హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, నిజామాబాద్ సీపీ సత్యనారాయణ, వరంగల్ సీపీ రంగనాథ్‌ను సైతం బదిలీ చేసింది. సంగారెడ్డి ఎస్పీ రమణకుమార్, కామారెడ్డి ఎస్పీ శ్రీనివాసరెడ్డి, జగిత్యాల ఎస్పీ భాస్కర్, మహబూబ్‌నగర్ ఎస్పీ నర్సింహ, నాగర్ కర్నూల్ ఎస్పీ మనోహర్, జోగులాంబ గద్వాల ఎస్పీ సృజన, నారాయణపేట ఎస్పీ వెంకటేశ్వర్లు, మహబూబాబాద్ ఎస్పీ చంద్రమోహన్, భూపాలపల్లి ఎస్పీ కరుణాకర్, సూర్యాపేట ఎస్పీ రాజేంద్రప్రసాద్ బదిలీకి ఈసీ ఆదేశాలు జారీ చేసింది.

## ప్రవళిక ఆత్మహత్య కేసులో నిందితుడి రిమాండ్?

### పిటిషన్? తిరస్కరించిన కోర్టు

హైదరాబాద్,అక్టోబర్20 : రాష్ట్రంలో వారం రోజులుగా సంచలనం సృష్టిస్తోన్న ప్రవళిక ఆత్మహత్య కేసులో నిందితుడిగా ఉన్న శివరాం రాథోడ్ కోర్టులో లొంగిపోయాడు.నిందితుడు తరుపు న్యాయవాది మెమో దాఖలు చేయగా.. రిమాండ్ పిటిషన్‌ను నాంపల్లి కోర్టు తిరస్కరించింది. అనంతరం ఆత్మహత్యకు కారణం అయినందున నిందితుడిపై కేసు నమోదు చేసింది. కోర్టులో శివరాం తరుపు న్యాయవాది మెమో దాఖలు చేశారు. కోర్టులో విచారణ జరిగిన అనంతరం.. శివరాం రిమాండ్ పిటిషన్‌ను ఎలాంటి ఆధారాలు లేనందున నాంపల్లి కోర్టు తిరస్కరించింది. చాటింగ్ ఆధారాలతో రిమాండ్ ఎలా చేస్తారని పోలీసులను కోర్టు ప్రశ్నించింది. దీంతో పాటు కేసు దర్యాప్తు జరుగుతున్నందున రిమాండ్ ఇవ్వలేమని కోర్టు వెల్లడించింది. కేసు పూర్తి వివరాలు తెలియజేస్తామని శివరాం న్యాయవాది కోర్టుకు తెలిపారు. అనంతరం ప్రవళిక ఆత్మహత్యకు కారణమని శివరాంపై కేసు నమోదు చేసింది. ఈ నెల 13న వరంగల్ జిల్లా బిక్కాజిపల్లికి చెందిన ప్రవళిక.. హైదరాబాద్ చిక్కడపల్లిలోని తన హాస్టల్ గదిలో ఆత్మహత్య చేసుకుంది. ఆమె ప్రియుడు శివరాం పెళ్లి చేసుకుంటానని.. మోసం చేయడంతో ప్రవళిక ఆత్మహత్య చేసుకుందని పోలీసులు వెల్లడించారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు చిక్కడ్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ప్రవళిక ఆత్మహత్య చేసకున్న రోజు నుంచి నిందితుడు పారిపోవడంతో.. పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో పోలీసులు మృతురాలి స్నేహితులను ప్రశ్నించారు. శివరాంతో పరిచయం గురించి వారు తెలిపారు. దీంతో ఆ దిశగా విచారణ చేపట్టారు. మరోవైపు ప్రవళిక చనిపోయినప్పటి నుంచి శివరాం కనిపించకపోవడం కూడా వారి అనుమానాలను ఎక్కువ అయ్యాయి. ఆమె సెల్‌ఫోన్‌లోని వాట్సప్ చాట్, డేటా రికవరీ చేసి శివరాం వేధింపుల వల్లే చనిపోయిందని నిర్ధరణకు వచ్చారు. ఇదే విషయాన్ని ప్రవళిక కుటుంబ సభ్యులు కూడా రెండు రోజుల క్రితం మీడియా ముందుకు వచ్చి వివరించారు. ఈ విషయాన్ని రాజకీయం చేయవద్దని కోరారు. ప్రవళిక కుటుంబ సభ్యులతో మంత్రి కేటీఆర్ సమావేశమయి.. దీనికి కారణమైన శివరాంను శిక్షిస్తామని, కుటుం బాన్ని ఆర్థికంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ప్రవళిక సోదరుడుకు ఉద్యోగం కూడా ఇస్తామని తెలిపారు. మరోవైపు పోలీసులు గాలింపు చర్యలు వేగవంతం చేసి గురువారం నిందుతుడిని పట్టుకున్నారు. అనం తరం పోలీసులు శివరాంను ప్రశ్నించారు. ఇవాళ నాంపల్లి కోర్టులో నిందితుడిని ప్రవేశపెట్టారు. న్యాయస్థానం ముందు శివరాం లొంగిపో యాడు. మరోవైపు.. శివరాం కుటుంబ సభ్యులు పోలీసుల నుంచి ప్రాణహాని ఉందని రాష్ట్ర మానవహక్కుల కమిషన్‌ను ఆశ్రయించారు. శివరాం ఎక్కడ ఉన్నాడో చెప్పాలని.. మానసిక వేదనకు గురి చేస్తున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. శివరాం ఆచూకీ చెప్పకపోతే ఎన్‌కౌంటర్ చేస్తామని బెదిరస్తున్నారని పేర్కొన్నారు. తమకు పోలీసుల నుంచి ప్రాణహాని ఉందని శివరాం కుటుంబ సభ్యులు.. రాష్ట్ర మానవహక్కుల కమిషన్ ను ఆశ్రయించారు. శివరాం అచూకీ చెప్పాలంటూ.. పోలీసులు తమను మానసిక వేదనకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## అలంపూర్ బీఆర్ఎస్‌లో పెరుగుతున్న అసమ్మతి



హైదరాబాద్,అక్టోబర్20 : టికెట్ ఆయనకే ప్రకటించారు. బీఫాం చేతికొస్తుందనుకున్న టైంలో అసమ్మతి వర్గం అడ్డుపడింది. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ బీఆర్ఎస్‌లో అసమ్మతి గొంతు పెరుగుతోంది. ఎమ్మెల్యే అబ్రహాంకే మళ్లీ టికెట్ ఇవ్వడాన్ని పార్టీలోని కొందరు బలంగా వ్యతిరేకిస్తున్నారు. ఆయన్ని మార్చాలని డిమాండ్ చేస్తున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తూ అభ్యర్థిని మార్చకపోతే పార్టీ గట్టెక్కడం కష్టమంటున్నారు. మరోవైపు వ్యతిరేకవర్గం ప్రచారాన్ని నమ్మొద్దంటోంది ఎమ్మెల్యే వర్గం. అభ్యర్థి మార్పు ఆలోచనే వద్దని అధినాయకత్వానికి మొరపెట్టుకుంటున్నారు అబ్రహాం అనుచరులు. రెండువర్గాల పోటాపోటీ సమావేశాలు అలంపూర్ బీఆర్ఎస్‌లో పొలిటికల్ హీట్ పుట్టిస్తున్నాయి. అలంపూర్ బీఆర్ఎస్‌లో ఎమ్మెల్యే అబ్రహాం, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి వర్గాలుగా వచ్చిన చీలిక కేడర్‌లో గందరగోళం సృష్టిస్తోంది. పార్టీ అభ్యర్థిగా ప్రకటించిన సిట్టింగ్ ఎమ్మెల్యేని ఎలాగైనా మార్చాలని బీఆర్ఎస్‌లోని ఓ వర్గం గట్టి ప్రయత్నాలు చేస్తోంది. అబ్రహాం అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తూ కొందరు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారు. అలంపూర్ ఎమ్మెల్యేకి మద్దతిచ్చే ప్రసక్తే లేదంటూ ఎర్రవల్లి మండలం బీచుపల్లి దగ్గర అసమ్మతి నేతలు ఓ మీటింగ్ పెట్టుకున్నారు. అబ్రహాంని మార్చాలంటూ ఏకంగా ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ని కలిసి ఏకవాక్య తీర్మానం సమర్పించారు. అబ్రహాం స్థానంలో మరో అభ్యర్థిని ప్రకటించాలని కోరారు. ఎమ్మెల్సీతో విభేదాలున్నా, కొన్ని విషయాల్లో అభిప్రాయ భేదాలు తలెత్తినా టికెట్ సిట్టింగ్‌కే ప్రకటించటంతో నిశ్చింతగా ఉన్న అబ్రహాం వర్గం తాజా పరిణామాలతో అలర్ట్ అయింది. అలంపూర్ విషయంలో అధిష్ఠానం మరో ఆలోచన చేయాల్సిన అవసరమే లేదంటోంది అబ్రహాం వర్గం. అలంపూర్‌లో అబ్రహాంకే తమ మద్దతుందని మీడియా ముందుకొచ్చి చెబుతున్నారు సిట్టింగ్‌ని సమర్థిస్తున్న నేతలు. ఒకవేళ ఆయన టికెట్ మారిస్తే స్వతంత్ర అభ్యర్థిగానైనా నిలబెట్టి గెలిపించుకుంటామని ఎమ్మెల్యే అబ్రహాం అనుకూలవర్గం నేతలు స్పష్టం చేస్తున్నారు. బీ ఫామ్ చేతికొచ్చే సమయంలో అసమ్మతి తెరపైకి రావడంతో అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం చిక్కుల్లో పడ్డారు. సీఎం కేసీఆర్ తొలి విడతలో సగానికి పైగా అభ్యర్థులకు బీ ఫాంలు అందించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో మిగిలిన అభ్యర్థులందరికీ బీఫాంలు ఇచ్చిన అధినేత.. అలంపూర్ విషయంలో పునరాలోచనలో ఉన్నారన్న ప్రచారం జరుగుతోంది. అలంపూర్ అభ్యర్థిని మార్చే ఆలోచనతోనే ఆయనకు బీఫాం ఇవ్వలేదంటోంది ఎమ్మెల్యే వ్యతిరేకవర్గం. దీంతో అలంపూర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థిని మార్చే అవకాశం ఉందా? చివరికి బీ ఫాం ఎవరికిస్తారన్నది ఆసక్తిగా మారింది.

## మంత్రి జగదీశ్‌రెడ్డికే మా మద్దతు



సూర్యాపేట హైదరాబాద్,అక్టోబర్20 : సూర్యాపేట నియోజకవర్గంలో మంత్రి జగదీష్ రెడ్డికి వివిధ వర్గాల నుంచి మద్దతు వెల్లువలా కొనసాగుతున్నాయి. రాబోయే ఎన్నికల్లో బీఆర్ ఎస్ పార్టీ వైపే మా పయనం అంటూ వృత్తి, కుల సంఘాలు ఒకొక్కరుగా మంత్రికి మద్దతు తెలుపుతున్నారు. సూర్యాపేట కార్పెంటర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకొని కమిటీ సభ్యులు మంత్రిని కలిసి తమ మద్దతును ప్రకటించారు. సూర్యాపేటలో జరిగిన అభివృద్ధితో తమకు చేతినిండా పని దొరుకుతుందని, మంత్రి జగదీష్ రెడ్డి సూర్యాపేట ప్రజలకు శ్రీరామరక్ష అని అన్నారు. సూర్యాపేట ప్రజలంతా మంత్రి జగదీష్ రెడ్డికి మద్దతుగా ఏకతాటిపై నిలిచి జరుగుతున్న అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కాగా, నూతన అధ్యక్షుడుగా బైరోజు లింగాచారి, కార్యదర్శిగా, కట్టోజు గోపి, ఉపాధ్యక్షుడిగా పర్వతం భుషణాచారి, సహాయ కార్యదర్శిగా బహురోజు ఉపేందర్ ఎన్నిక అవగా వారందరికీ మంత్రి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్ట కిశోర్, కాసోజు మాధనాచారి, కురెల్లి మనోహర్, కేషవరపు కిరణ్, పోతుగంటి వీరాచారి, జనగాం వీరాచారి, మోత్కురి వినోద్ పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికులకు దసరా జోష్

### బోనస్ విడుదల చేసిన యాజమాన్యం



హైదరాబాద్,అక్టోబర్20 : సింగరేణి కార్మికులలో దసరా జోష్ నెలకొన్నది. సింగరేణి లాభాల వాటాను కార్మికుల ఖాతాలో జమ చేసే ందుకు అడ్డంకి తొలగింది. పండుగకు మూడు రోజుల ముందే సింగరేణి యాజమాన్యం కార్మి కుల ఖాతాల్లో నగదు జమ చేసింది. దసరా బోనస్‌గా రూ. 711 కోట్లు విడుదలయ్యాయి. 42 వేల మంది సింగరేణి కార్మికులకు రూ. 1.53 లక్షల చొప్పున జమ చేయనుంది. ఒకటి రెండు రోజుల్లో దసరా పండగ అడ్వాన్స్ కూడా చెల్లించే అవకాశం ఉందని సింగరేణి వర్గాలు తెలిపాయి.ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల ప్రకటించిన విధంగా సింగరేణి సంస్థ నిరుడు సాధించిన రూ.2,222.46 కోట్ల లాభంలో 32 శాతాన్ని దసరా పండుగకు ముందే చెల్లించనున్నట్టు సింగరేణి సీఎండీ ఎన్ శ్రీధర్ వెల్లడించిన సంగతి తెలిసిందే. సగటున ఒక్కో ఉద్యోగికి రూ.1.53 లక్షల వరకు లాభాల బోనస్ అందుతుందని చెప్పారు.

# అన్నివర్గాలకు చేరువయ్యేలా బిజెపి వ్యూహం

గత పదేళ్ల బిజెపికి..గతంలో ఉన్న బిజెపిని పోల్చిచూస్తే దేశంలో మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. అన్ని వర్గాలను, ప్రాంతాలను ఆకట్టుకోవడంలో బిజెపి నాయకత్వం విజయం సాధించింది. దీనికితోడు భారీతయుల ఏకీకరణ మంత్రం బాగా పనిచేస్తోంది. సామాజిక మాధ్యమాలను పరిశీలిస్తే ఈ దేశం ఏకీకరణపై నిరంతరం సోషల్ మీడియా చురుకుగా పనిచేస్తోంది. అలాగే కులరహిత సమాజం కోసం పనిచేయడం ద్వారా ఏకీకృత భారతాన్ని సాధించాలన్న సంకల్పం కూడా కనిపిస్తోంది. ఈ క్రమంలో భారతదేశంలో కులాలకు అతీతంగా అన్ని వర్గాలను కలుపుకుపోయేలా చేస్తున్న ప్రయత్నాలను గమనించ వచ్చు. గతంలో పలు పార్టీలకు ఉన్న ఓటు బ్యాంకును బిజెపి క్రమంగా దెబ్బతీస్తూ వచ్చింది. తాజాగా ఐదు రాష్ట్రాల ఎన్నికలు జరుగుతున్న వేళ ..కులగణన పేరుతో రాజకీయ లబ్ది పొందాలనుకుంటున్న పార్టీలకు చెక్ పెట్టింది. ఈ విషయంలో మోడీ కులగణను తీవ్రంగా వ్యతిరేకించారు. ఇది భారతీయ సమాజాన్ని చీలుస్తుందని ప్రకటించారు. మరోవైపు కులరహిత సమాజం కావాలని డిమాండ్ చేస్తున్న పార్టీలన్నీ తమ స్వార్ధ రాజకీయాల కోసం ఇప్పుడు కులగణనను తెరపైకి తెచ్చాయి. అయితే అన్నివర్గాలను దరిచేర్చు కోవడం ద్వారా బిజెపి ఎదుగుతూ వస్తోంది. ఈ క్రమంలో గతంలో ఉన్న బిజెపికి..నేటి బిజెపికి స్పష్టమైన తేడాను గమనించవచ్చు. ఒకప్పుడు అగ్రవర్ణాల పార్టీగా ఉన్న బిజెపి ఇప్పుడు అందరి పార్టీగా అవతరిం చింది. ఇది కాంగ్రెస్ తదితర పార్టీలకు మింగుడు పడడం లేదు. బిసి కులానికి చెందిన మోడీఈ గత పదేళ్లుగా అధికారంలో ఉన్నారు. ఇప్పుడు పరిస్థితి మారింది. ఒకప్పుడు బ్రాహ్మణ, వ్యాపారవర్గ పార్టీగా ముద్ర పడిన భారతీయ జనతాపార్టీ బీసీలకు అండగా నిలిచింది. ఆ పార్టీలో ఇప్పుడు అనేకులు బిసివర్గానికి చెందిన నేతలు ఉన్నారు. తెలంగాణను తీసుకుంటే బండి సంజయ్, లక్ష్మణ్, ఈటెల రాజేందర్, కుమార్‌లకు పార్టీ అత్యధిక ప్రాధాన్యం ఇచ్చింది. ఎపిలో సోము వీర్రాజును అధ్యక్షుడిని చేసింది. బీసీలకు సాధికారత ఇచ్చే పార్టీ అని రుజువు చేసుకుంది. బీసీలు అధికంగా ఆకర్షితులవుతున్న పార్టీగా బిజెపి గుర్తింపు పొందింది. హిందూత్వ రాజకీయాలను కొనసాగిస్తూనే దేశంలో అణగారిన వర్గాలకు అండగా నిలిచే పార్టీగా నిలిచింది. రామ్‌నాథ్ కోవింద్, ద్రౌపది ముర్ములను రాష్ట్రపతులుగా చేసి మంచి గౌరవాన్ని పొందింది. బీసీల ఉద్వేగాలను సంతృప్తి పరచడమే కాక, వారికి రాజకీయ అండ కల్పిస్తోంది. తెలంగాణలో జిల్లా కేంద్రాలలో,చిన్న పట్టణాలలో యువకులు బీజేపీపై ఆకర్షణతో ఉన్నారన్నది సుస్పష్టం.ఇలాంటి యువకుల ఉత్సాహాలకు బిజెపి రాజకీయ అండదండలు కల్పిస్తోంది. మున్నూరు కాపు, ముదిరాజ్, గౌడ, యాదవ కులాల యువకులు ఆ పార్టీ కార్యకర్తల్లో అధికంగా ఉన్నారు. ఈ మధ్య ఈటల రాజేందర్ నిర్వహించిన ముదిరాజ్ సభకు లభించిన ఆదరణ అంతాఇంతా కాదు. ఇది కేవలం కుల సమీకరణగా చూడరాదు. బిసి నాయకులకు లభిస్తున్న ఆదరణగా చూడాలి. బీజేపీ అధికారంలోకి వచ్చే అవకాశం లేదని మీడియా బల్లగుద్ది చెబుతున్నా యువత మాత్రం బిజెపి వైపు ఆకర్షితులు అవతున్నారు. ఈటల రాజేందర్ లాంటి నేత బిజెపిని వదిలిపెట్టకుండా ఉండడానికి కారణం కూడా బీజేపీ ఇస్తున్న ప్రాధాన్యంగానే గుర్తించాలి. బిజెపికి ఒక వ్యూహముంది, అందులో ఈటల లాంటి నేతలకు స్థానముందని రుజువు చేసింది.

బీజేపీ ప్లాన్ ప్రకారం, ఆ పార్టీ 20కి పైగా సీట్లు సంపాదించి, ప్రభుత్వ నిర్మాణంలో కీలకపాత్రధారి కావాలన్న ప్లాన్‌లో ముందుకు సాగుతోంది. అది సాధ్యం కాక పోయినా, కాంగ్రెస్ మాత్రం గెలవకుండా చూడాలన్న ప్రణాళిక కూడా బిజెపి వ్యూహంలో ఉంది. తెలంగాణలో కాంగ్రెస్ బీసీ టికెట్లు 34 నుంచి 28కి, అటునుంచి ఒకటో రెండో కిందికి దిగిపోతున్నాయి. ఇప్పటికే ప్రకటించిన జాబితాలో ఇచ్చిన పన్నెండు సీట్లలో నాలుగైదు

పాతవే. ఎటూ గెలవని సీట్లను బీసీలకు ఇచ్చే ఆనవాయితీ ఈసారి కూడా కొనసాగింది. బీసీలకు ఈ సారి కూడా బొటాబొటి సీట్లతో సరిపెట్టంది. ఈఎన్నికలు జీవన్మరణ పోరాటం వంటివే అయినా తన పాతపద్దతి లోనే సీట్ల కేటాయింపు సాగించింది. ఓటర్లలో సగానికిపైగా వెనకబడిన సామాజిక వర్గాలవారే ఉన్నారు, వారు మునుపటి వలె తమ ఓటు విలువ గురించి బాగా తెలుసు. పార్టీని నమ్మితే వారే గెలిపిస్తారన్న స్పృహ కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వానికి కలగడం లేదు.

జాతీయస్థాయిలో పార్టీ నాయకత్వమేమో, మహిళా కోటాలో కూడా ఓబీసీ వాటాను సాధ్యం చేస్తామని అంటుంది, రాష్ట్రస్థాయిలోనేమో, ఆచరణాత్మకత సాకుతో, పూర్తి భిన్నమయిన వైఖరి చూపిస్తుంది. ఇదే బిజెపికి కలిసి వచ్చేలా ఉంది. దళితులు,బిసిలకు టిక్కెట్లు కేటాయించడంలో బిఆర్ఎస్, కాంగ్రెస్‌లు పెద్దగా పట్టించుకోవడం లేదన్నది నూటికి నూరుపాళ్ళు నిజం. కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ల మీద డిక్లరేషన్లు ప్రకటిస్తూ పోతోంది. తీరా వాటిని అమలుచేయవలసి వచ్చేసరికి డీలా పడుతోంది. విద్యా ఉద్యోగాల్లో బీసీలకు పార్టీ టెకెట్లు ఇవ్వడానికి అదే పార్టీ తటపటాయి స్తోంది. బిసిలు, ఇతర సామాజిక వర్గాలకు టిక్కెట్లు ఇవ్వడంలో ఒక కుటుంబంలో ఒకరికే టికెట్ అన్న

అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కులాలవారీ జనాభాలెక్కలు తీస్తామని చెప్పడం తప్ప, దానిని ఆచరణలో మాత్రం చూపడం లేదని తేలిపోయింది. టిక్కెట్ల కేటాయింపుల్లో షెడ్యూల్డు కులాలు, తెగలకు తగిన నిష్పత్తిలో సీట్లు కేటాయించడం లేదు. అందుకే దేశానికి బీసీ ప్రధానమంత్రినే అందించాం.. కేంద్ర కేబినెట్‌లో పదులకొద్దీ బీసీ మంత్రులను తీసుకున్నాం అని చెప్పుకునే బీజేపీ కులగణను మాత్రం అంగీకరించడం లేదు. అయితే అన్ని పార్టీలది ఓటు యంత్రాల వేట అని తేలిపోయింది. అయితే బిసిలను, ఇతర సామాజిక వర్గాలను చేరదీయడంలో బిజెపి మాత్రం దూకుడుగా సాగుతోంది.

# కనుమరుగైన తీవ్రవాదం...తెరమరుగైన ఉద్యమం

### అమర వీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

నాటి కమ్యూనిస్టుల రజాకార్ల కార్యకలాపాలకు అనంతర పీపుల్స్ వార్ ఉద్యమానికి

కేంద్ర బిందువైవిప్లవాల పురిటి గడ్డగా పేరెన్నిక గని రైతు కూలీల సంఘాల స్థాపనకు అజ్ఞాత తీవ్రవాద ఉద్యమానికి ఊపిరులూది పీపుల్స్ వార్ వ్యవస్థాపక భాగస్వామ్య నేతమావోయిస్టు కేంద్ర కమిటీ మాజీ కార్యదర్శి ముప్పాళ లక్ష్మణ్ రావు అలియాస్ గణపతిజన్మస్థలమైన జగిత్యాల జిల్లాలో గత దాదాపు రెండు దశాబ్దాలుగా వార్‌కార్యకలాపాలు తెర మరుగైనాయి. పోరాటాల పురిటి గడ్డపై భూమికోసంభుక్తికోసంవిముక్తి కోసం దున్నే వాడిదే భూమి నినాదంతో ప్రారంభించిరైతు కూలీ సంఘాల స్థాపన ద్వారా వేళ్ళూనుకుని,జగిత్యాల జైత్ర యాత్ర పేరున కాగడాల ప్రదర్శన ద్వారా బల ప్రదర్శన గావించి పలు సమస్యలపై పోరాటాలను నిర్వహించడం ద్వారా ప్రజల మద్దతును కూడగట్టుకునితన నిరాటంక కార్యకలాపాలను విస్తరించుకున్న పీపుల్స్ వార్ కార్యకలాపాలు ఈ ప్రాంతంలో క్రమేపీ పూర్తిగా కను మరుగైనాయి. నిరంతర వ్యూహాలుఎత్తు గడలు ఎత్తుకు పై ఎత్తులతో పీపుల్స్ వార్ పోలీసుల ఆధిపత్య పోరులో వార్‌ఉద్యమ చరిత్రలో ఏనాడూ లేని విధంగా నాటి సిఎం రాజశేఖర రెడ్డి హయాంలో తీవ్ర నిర్బంధాన్ని ఎదుర్కొని జగిత్యాల జిల్లాలో ఉనికిని కోల్పోయింది. రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగాసాయుధ పోరాటమే ధ్యేయంగారాష్ట్రం లోనే ప్రప్రథమంగా సాయుధ కానిస్టేబుల్ కోమల్ రెడ్డిని ధర్మపురి క్షేత్ర నడి బొడ్డున ప్రజల సంచారం మధ్యన కాల్చి చంపిబీర్పూర్ లో వంగపెల్లి తిరుపతి రావును హతమార్చి, నాటి జగిత్యాల డీఎస్పీ వేణు గోపాల కృష్ణ, సీఐ నర్సింగ్ రావు పోలీసు ఉన్నతాధికారుల రాకను ఊహించి సెప్టెంబర్ న మందు పాతరలను పేల్చి, మంది అమాయకుల మృతికి కారణమై పోలీసులే లక్ష్యంగాపోలీసు వ్యవస్థకు సవాలు విసిరిన పీపుల్స్ వార్ఎన్ కౌంటర్లుఅరెస్టులులొంగుబాట్లుఅంతర్గత సమస్యలుసమన్వయ రాహిత్య కారణాలుగా ఈ ప్రాంతం నుండి కాలక్రమేణ నిష్క్ర మించింది. ముఖ్యంగా కొంతకాలం పాటు అడ్డూ అదుపూ లేకుండాఈ ప్రాంతంలోని పలు మండలాల లోని గ్రామాలపై గట్టి పట్టు కలిగిపలు హత్యలుదహనాలుదగ్గాలుకరవు దాడులలాంటి అనేక హింసాత్మక సంఘటనలకు పాల్పడితమ ఆధిపత్యాన్ని చాటి చెపుతూపోలీసులకు పెను సవాలుగా మారిన అరికెల్ల శంకర్ అలియాస్ భూపతి నేతృత్వం లోని మల్యాల దళం మల్లన్నపేట వద్ద జరిగిన భారీ ఎన్ కౌంటర్లో దళ డెప్యూటి కమాండర్ మరాఠా రవిభూపతి భార్య లక్ష్మివిలాసాగర్ విజయలక్ష్మి, సూర్యం, భారతక్క??సంధ్య,రాజయ్య అనే ఆరుగురు దళ సభ్యులను ఏకకాలంలో పోగొట్టు కోవడం ద్వారా వార్ కార్యకలాపాలు కనుమరుగు కాగా, మంథని, ముత్తారం ప్రాంతంలోని దుబ్బలపాడు వద్ద పోలీసుల చేతిలో అరికెల్ల శంకర్ అలియాస్ భూపతి మృతి చెందడంతో మల్యాల దళం శకం ముగిసింది. అనంతర పరిణామాలలో అనూహ్యంగా ధర్మపురి మండలంలోని నేరేళ్ల గ్రామ శివారులోని సంకెన బోరు గుట్టపైకరుడు కట్టిన తీవ్రవాదిపోలీసులకు సింహ స్వప్నంగా మారిన కరీంనగర్ పశ్చిమ డివిజన్ కార్యదర్శిఉత్తర తెలంగాణ స్పెషల్ జోన్ కమిటి సభ్యురాలు న్యాలకొండ రజిత అలి యాస్ పద్మక్కతో బాటు లక్ష్యాన్ని ఛేదించడం లో గురి తప్పని నేర్పరిగా భావించ బడిన సాగం, విక్రం, మానసలు పోలీసు కాల్పులలో అసువులు బాయడం వార్ కు అశని పాతమైంది. ఆ తరువాత నాటి జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు అనుసరించిన కఠిన వైఖరి మూలంగా నిత్య నిర్బంధాన్ని ఎదుర్కొంటూపీపుల్స్ వార్ జగిత్యాల ఏరియా కమిటీ కార్యదర్శి గిరి రవీందర్ అలియాస్ ?జనార్ధన్ఎదురు కాల్పుల మృతితో ఈప్రాంతంలో వార్‌కార్యకలాపాలు అడ్డుకట్ట పడింది.




### తీవ్రవాదానికి పలువురి బలి

ప్రప్రథమంగా పీపుల్స్ వార్ చేతిలో ధర్మపురి క్షేత్రంలో కాల్చి చంపబడిన సాయుధ కానిస్టే కోమల్ రెడ్డి,బట్టపెల్లి - పోతారం మధ్య పాతరలో ప్రాణాలను కోల్పోయిన పోలీసులు శ్రీనివాస్‌ప్రకాశ్‌రాజయ్యలతో పాటు ధర్మపురి ప్రాంతంలో వార్ నక్సల్స్ చేతిలో హతమైన జోగినిపెల్లి వసంతరావు??కొండపల్లి జగన్నాథ రావుపెద్దనవేని రాయమల్లురాగయ్యబసవరాజు అంజయ్యమహేశ్‌ఉమాపతిరావు రామడుగు జనార్ధన్రా రావు, మూల సత్తయ్య, ఫహీం, సుంకసాని జలందర్ రావు, సుద్దాల వెంకటి, పొనగంటి ప్రభాకం, షేక్ మహబూబ్ అలీ, కొండపెల్లి వాసుదేవరావుబొడ్డు శంకరయ్య, గొల్లపెల్లి మండలంలో కందుకూరి శంకరయ్యమూల జగన,పబ్బనవేని రాజ కటారి సత్యనారాయణరావు ముదాం ఆది రెడ్డి మరియు సారంగాపూర్ మండల వాస్తవ్యు లైన గంగాధర సుధాకర్ రెడ్డి, నలిమల మల్లయ్య, లెక్కల గంగారెడ, మడిగెల మాధవ రెడ, వేల దేవరావు,అన్నమనేని మనోహర్రావు, కంకణ బాలయ్యరామడుగు నర్సింగరావు, చంద్రశేఖ ర్రావు,బాలె చిరంజీవి, సబ్బ నర్స య్య, నూతులు రాఘవరెడ, పడిగల మాధవరెడ, ఎడమల మాధవరెడ్డి, కల్లెం వెంకటరెడ్డి, ఓల్లాల భూమయ్య తదితరులు తీవ్ర వాదుల చేతుల్లో ఆయువు తీరకమున్నే అస్తమించారు.



## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

**'ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుట కు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు...**

**-ఎడిటర్**

# తెలంగాణ శాసన సభ ఎన్నికల్లో అన్నీ సీట్లకు లోక్‌జనశక్తి (రా) పోటీ

- **యువశక్తికి ప్రాధాన్యత కల్పించడమే పార్టీ లక్ష్యం**
- **రాష్ట్రాధ్యక్షులు కొమ్మినేని వికాస్**

హైదరాబాద అక్టోబర్ 20 (ప్రజా మంటలు) : తెలంగాణ రాష్ట్రంలో బహుజన సామాజిక చైతన్యంతో, అన్నీ వర్గాల అభ్యున్నతి కొరకు కృషి చేయాలనే నేపథ్యంతో, మాజీ మంత్రి, దళిత సేన వ్యవస్థాపకులు రామ్ విలాస్ పాశ్వాన్ స్థాపించిన లోక్ జన శక్తి(రామ్ విలాస్)పార్టీ శాఖను తెలంగాణలో, కొమ్మినేని వికాస్ అధ్యక్షతన ప్రారంభించారు. దాదాపు 50 సంవత్సరాల రాజకీయ నేపథ్యం ఉన్న కొమ్మినేని వికాస్ నేతృత్వంలో దళిత, మైనార్టీల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో పార్టీ పనిచేస్తుందని, అన్నీ వర్గాలకు సమ వాటా అందించాలని, రాజకీయాలలో నిర్లక్ష్యానికి గురైన వర్గాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించడానికి పాటుపడతామని కొమ్మినేని వికాస్ తెలిపారు. రాష్ట్రంలో ఉన్న రాజకీయ పరిస్థితులను అవగాహన చేసుకొని, లోక్ జనశక్తి (రామ్ విలాస్) జాతీయ పార్టీ ఎన్నికల రాజకీయాలలో ప్రాధాన్యత ఇస్తూ, వారికే అధిక సీట్లలో పోటీ చేసే అవకాశం కల్పిస్తామని వికాస్ అన్నారు.

### తెలంగాణలో అన్నీ సీట్లకు పోటీ చేస్తాం

తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో దాదాపు అన్నీ సీట్లకు జపవతి చేయాలని భావిస్తున్నట్లు, ముఖ్యంగా జనరల్ సీట్లలో, ఎస్సీ,ఎస్టీలకు అవకాశం కల్పించడమే కాకుండా, వారిని గెలిపించడానికి కృషి చేస్తామని, వారిని రిజర్వేద సీతలకే పరిమితం చేయడం అంటే, వారి అభ్యున్నతిని, వారి సేవలను కట్టడి చేయడమే అని లోక్ జనశక్తి పార్టీ భావిస్తుందనీ అన్నారు. కుల, మత, జాతి విభేదాలు లేకుండా అందరూ అన్నీ చోట్ల పోటీ చేసే అవకాశం కల్పించడం, అందరికీ రాజకీయాధికారం కల్పించడమే పార్టీ ఆశయమని వికాస్ అన్నారు.

### అందరికీ ఉచిత విద్య వైద్యం -వయోవృద్ధులకు ప్రత్యేక సౌకర్యాలు



ఉపయుక్తమైన పారిశ్రామిక విధానం అనుసరిస్తామని ఆయన తెలిపారు.

### ప్రత్యేక గల్ఫ్ కార్మిక సంక్షేమ బోర్డ్

ఉత్తర తెలంగాణ జిల్లాల నుండి లక్షల మంది యువకులు ఉద్యోగం కొరకు గల్ఫ్ దేశాలకు వలస వెళ్లి అనేక ఇబ్బందులు పడుతున్నారు. శరీఏఐన ఉద్యోగ నియామక పత్రాలు లేక వలస వెళ్ళిన యువకులు అక్కడి జైళ్ళలో మగ్గుతున్నారు. జీతాలు లేక, ఇక్కడికి రాలేక ఎంతో మంది అక్కడి ఏడారులలోనే జీవితాలను కోల్పోతున్నారు. కనీస వారి శవాలను కూడా ఇంటికి తెచ్చుకోలేని దుస్థితిలో ఆ కుటుంబాలు విలపిస్తున్నాయి. వారి కుటుంబాలను ఏ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కుటుంబాలకు దూరంగా ఉంటూ, ఎన్నో కష్టాలను భరించి, దేశానికి వేల కోట్ల విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జిస్తున్న గల్ఫ్ కార్మికుల సంక్షేమం, కొరకు ప్రత్యేక బోర్డ్ ను ఏర్పాటు చేసి, వారి సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని వికాస్ తెలిపారు.




అధ్యక్షులు చిరాగ పాశ్వాన్ నేతృత్వంలో దేశవ్యాప్తంగా బడుగు బలహీన వర్గాల రాజకీయాధికార సాధనకు కృషి చేస్తున్నామనీ, తెలంగాణలో రాజకీయాలకు దూరమైన అనేక కులాలలను, వర్గాలను రాజకీయ అధికారానికి చేరువ చేస్తూ, వారిని అధికార పీఠం ఎక్కించడమే లోక్ జనశక్తి ఆశయమని ఆయన తెలిపారు.

### నిమ్నవర్గాల అభ్యున్నయతే పార్టీ ధ్యేయం

బీహార్ రాష్ట్రంలో తన ఉనికిని కాపాడుకొంటూ, దేశమంతా బహుజన వర్గాల అభ్యున్నటికి కృషి చేసిన మహానీయులలో రామ్ విలాస్ పాశ్వాన్ ముఖ్యదని, రాజకీయాధికారానికి దూరంగా ఉన్న ఎన్నో దళిత కులాలకు ప్రాధాన్యత కల్పించి, ప్రధాన రాజకీయాలలో భాగం కల్పించారని, యూపీఏ, ఎన్ డి ఏ మంత్రి వర్గాలలో పనిచేసిన కాలంలో ఆయన నిమ్న వర్గాల అభ్యున్నటికి చేసిన కృషి మారువలేనిదని వికాస్ అన్నారు. దేశ రాజకీయాలలో అట్టడుగు వర్గాల ప్రజలు, యువత ముందుకు వచ్చి, రాజకీయాలను ప్రక్షాళన చేయాలనేదే పార్టీ ఆశయమని, దానికి తోడుగా, యువతకు

అందరికీ ఉచిత విద్య, వైద్యం, అందరికీ గృహ వసతి, గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, వయోవృద్ధులకు తగిన ఉచిత నివాస, వైద్య, భోజన వసతులు కల్పించడానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని, మహిళలకు అన్నీ రంగాలలో ప్రత్యేక అవకాశాలు కల్పించి, అందరితో సమానంగా ఎదగడానికి కృషిచేస్తామని వికాస్ తెలిపారు. విద్యారంగంలో బలహీన వర్గాల ప్రజలకు తగాయిన ప్రాతినిధ్యం లభించడం లేదు. వారికి నాణ్యమైన విశ్వవిద్యాలయ స్థాయి విద్యను ఉచితంగా అందించిన రోజే, వారిలో మార్పు, ఆర్థికాభివృద్ధి సాధ్యమని, నేటి పాలకులు వారిని ఓటర్లుగా చూస్తున్నారే తప్ప వారికి సరియైన విద్యా, వైద్య వసతులు కపలించడం లేదని ఆయన విమర్శించారు.

### ఆదివాసీ -పర్యావరణ అనుకూల పారిశ్రామిక విధానం

సహజ వనరుల దోపిడితో, అమాయక గిరిజన, ఆదివాసీ ప్రాంతాలలో అక్కడి ప్రజలు తమ ఉనికిని కోల్పోతున్నారని, వారి బతుకులు ఆగమ చేసే పారిశ్రామిక విధానాలను మార్చి, పర్యావరణ హితమైన విధానాలతో, అదివాసిలకు, గిరిజనులకు

### ప్రత్యామ్నాయ రాజకీయాలలోకి యువకులఉ ఆహ్వానం

ప్రత్యామ్నాయ రాజకీయాలపై ఆసక్తి ఉండి, రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేయాలనుకొనే యువతను పార్టీలోకి ఆహ్వానిస్తున్నామని, ఖైరతాబాద్ లోని ఆనంద్ నగర్ లోని లోక జనశక్తి (రామ్ విలాస్ ) పార్టీ కార్యాలయంలో సంప్రదించాలని, వివరాలకు 9246534272 నంబర్ కు ఫోన్ చేయాలని కోరారు.

# కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట మునగినట్లే

### కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట మునగినట్లే
### ప్రజలు ఆలోచించి ఓటేయాలి: బిగాల

నిజామాబాద్,అక్టోబర్20 : దేశంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కొట్లాటలు, అశాంతి తప్ప ప్రజలకు పెద్దగా ఒరిగిందేమీ లేదని.. తెలంగాణలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలపై దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతున్నదని అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణెశ్ అన్నారు. మన రాష్ట్రంలో అమలు చేసిన కంటివెలుగు పథకాన్ని ఢిల్లీలో అక్కడి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. అలాగే రైతుబీమా, మిషన్ భగీరథ పథకాలను అమలు చేస్తోందని అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ఐదేండ్లలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టో ముందు ఆ పార్టీ నాయకులకే అర్థం కావట్లేదన్నారు. కర్ణాటకలో ఉన్నది రెండు పార్టీలేనని, అక్కడ బీజేపీకి ప్రత్యామ్నాయం లేకనే ప్రజలు దిక్కులేక కాంగ్రెస్‌కు ఓటు వేశారన్నారు. కర్ణాటకలో సీఎం సిద్ధరామయ్య, డీకే శివకుమార్ కుర్చీలాట ఆడుతున్నారని ఎద్దేవ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కొట్లాటలు, పొట్లాటలు, కుర్చీలాటలు తప్ప ప్రజలకు ప్రయోజనం ఏమీ ఉండదన్నారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనూ పింఛన్లు రూ.400, 500 మాత్రమే ఇస్తున్నారని, తెలంగాణలో మాత్రం ఆసరీ పింఛన్లు రూ.2,016, రూ.4,016 ఇస్తున్నారన్నారు.ఇది తెలుసుకున్న సరిహద్దు రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక ప్రజలు తమకూ బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చేలా ఉందని, ఇందులోని అంశాలను కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి వివరించాలని సూచించారు. బీఆర్ఎస్‌కు ఓటేసి తనను మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఎన్నికల తర్వాత మిగిలి ఉన్న అభివృద్ధి పనులను సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల సహకారంతో పూర్తి చేస్తానన్నారు.

## వెలిగొండతోనే సమస్యలకు చెక్

అనంతపురం,అక్టోబరు20 : నిత్యం కారువు కాటకాలతో బీళ్లుగా ఉన్న ఈ ప్రాంతం వెలిగొండ ప్రాజెక్టుతోనే సస్యశ్యామలమవుతుందని ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మొట్ట మొదటిగా వెలుగొండప్రాజెక్టు పూర్తి చేస్తామన్నారు. ఇసుక కొరత సృష్టించి భవన కార్మికులకు పొట్ట కొట్టారని, చంద్రన్న ప్రమాదబీమా, సంక్రాంతి, క్రిస్మస్, రంజాన్ తదితర పండుగ కానుకలు రద్దు చేశారన్నారు. నిరుద్యోగ భృతి నిలిపివేశారన్నారు. విద్యార్థులకు విదేశీ విద్య, ఫీజు రియంబర్స్‌మెంట్ కోతలు పెట్టారని, రైతులకు డ్రిప్ సౌకర్యం, పంట నష్టపరిహారం కూడా ఇవ్వలేద న్నారు. మహిళలకు ప్రాధాన్యతఇస్తూ, ఏడాదికి మూడు సిలెండర్లు, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.15,000లువంటి ప్రజాకర్షక మేనిఫెస్టోను టీడీపీ ప్రకటించిందన్నారు.

## గతంలోనే సంతోషం (ఆధ్మాత్మికచింతన

తిరుమల,అక్టోబరు20 : వయసు పైబడే కొద్దీ గతం గొప్పదన్న భావ న మనిషికి పెరుగుతుంటుంది. పాత పాటల్లో జీవం తొణికిసలాడేది... సంబంధాలు బలంగా ఉండేవి... గాలి స్వచ్ఛం... నీరు శుభ్రం... ఎందరో గొప్పవారు పాతకాలంలో ఉండేవారు... ఆధునిక పరిజ్ఞానం, అత్యాధునిక వైద్య సౌకర్యాలు నేడు అందుబాటులో ఉన్నా... ఆ రోజులే నయ మనిపిస్తాయి. ఏదో విధంగా మనసు గతంలోనే సంతోషం వెతుక్కుం టుంది. ప్రపంచంలోని అన్ని విషయాలు తప్పుగా తోస్తుంటాయి. అయితే, వర్తమానం అనేది. గతానికి పుట్టిన శిశువేనని మరవకూడదు. గతం తల లోను, భవిష్యత్తు చేతుల్లోను ఉంటుందంటారు. గతం ఎప్పుడో వెళ్లిపో యింది. దాన్ని మనసులో, హృదయంలో మోస్తూ మనిషి తిరగ క్కర్లేదు. దాని ప్రభావానికి గురవ్వాల్సిన పనీలేదు. గతానికి ఆ జ్ఞాపకం లేదు. ఉన్నదంతా మనిషి జ్ఞాపకాల్లోనే.

prajamantalau daily pages (21-10)_times of varha main (13-2).qxd 10/21/2023 1:14 AM Page 4



## దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు



**ఎల్కతుర్తి అక్టోబర్ 20 (ప్రజామంటలు):** దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఎల్కతుర్తి మండల కేంద్రంలో శాకాంబరీ దేవి రూపంలో ఉన్న అమ్మవారికి పూజాకార్యక్రమాలు, కుంకుమ పూజలు ఘనంగ భక్తజన కమిటి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ పూజ కార్యక్రమానికి కుటుంబ సభ్యులతో ఎం.పీ.టీ.సీ. ల ఫోరం అధ్యక్షులు కడారి రాజు కమిటి అధ్యక్షుడు గొడిశాల శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్ యాదవ్ పైడిపల్లి కిరణ్ , ఫణికుమార్, శ్రీకాంత్ గౌడ్, అఖిల్, వినయ్ గౌడ్, విక్రమ్, మాలదారణలో సాయి గౌడ్, అనిల్, మహేందర్, రత్నకుమారి, కవిత, రుక్మిణి, అరుణ, భక్తజన కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు చేసారు.

## హైదరాబాద్ బోనాలను మరిపించేలా దుర్గాదేవికి బోనాలతో ఊరేగింపు



**కొడిమ్యాల అక్టోబరు 20 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రములో వందే మాతరం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా దుర్గా దేవికి బోనాలు సమర్పించి,ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు సామాజిక కార్యకర్త, శంకర్ మల్లన్న హ్యూమన్ నెట్వర్క్అధినేత బింగి మనోజ్. శ్యామల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ప్రజా ప్రతినిదులు ఎంపిపి మేనేనీ స్వర్ణలత, జెడ్పీటీసీ పునుగోటి ప్రశాంతి, సింగిల్ విండో చైర్మెన్ రాజ నర్సింగ రావు బోనాలు ఎత్తుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపి పర్లపెల్లి ప్రసాద్, నాయకులు ఏలేటి నరసింహ రెడ్డి, గడ్డం జీవన్ రెడ్డీ, భవాని భక్తులు కొమురవెల్లి రాకేష్, ఏనుగు ఆదిరెడ్డి, బైరీ వెంకటి, వందే మాతరం ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## గాంధీలో దుర్గామాత పూజలు

### బతుకమ్మ ఆడిన మహిళా ఉద్యోగులు





**సికింద్రాబాద్ అక్టోబర్ 20 (ప్రజామంటలు):** గాంధీ ఆసుపత్రిలో విజయదశమి వేడుకల్లో భాగంగా శుక్రవారం దుర్గామాత పూజలు నిర్వహించారు. వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించిన పూజల్లో గాంధీ సూపరింటెండెంట్ ప్రొ. రాజారావుతో పాటు ఆర్ఎంవోలు డా. జయకృష్ణ, డా. యోగేందర్, నర్సింగ్ సూపరింటెండెంట్ మంగమ్మ, వెంకటరమణ, ప్రసన్నా ఆనంద్, విశ్వనాథ్, భావన, సౌమ్య రేఖ, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. ఆసుపత్రిలోని కార్యాలయాలను విద్యుత్ దీపాలతో, బంతిపూలతో అందంగా అలంకరించారు. ఆసుపత్రిలోని ఆయా డిపార్ట్ మెంట్ లల్లో కూడ అమ్మవారి పూజలు నిర్వహించారు.

**బతుకమ్మ వేడుకల్లో మహిళా ఉద్యోగులు:**

గాంధీ ఆసుపత్రి ఆవరణలో శుక్రవారం ఆసుపత్రి మహిళా ఉద్యోగ సిబ్బంది బతుకమ్మ వేడుకలను కన్నులపండువగా నిర్వహించారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను కాపీ కొట్టిన బీఆర్ఎస్



### పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కశుభోజ్జుల వెంకన్న

**జమ్మికుంట అక్టోబర్ 20 (ప్రజామంటలు):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి లో కసుబోజుల వెంకన్న స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీమతి శ్రీ సోనియాగాంధీ గారు హైదరాబాద్ తుక్కు గూడా బహిరంగ సభలో ప్రకటించిన మ్యానిఫెస్టో ను బారాస కాపీ కొట్టి మ్యానిఫెస్టోను ప్రకటించిందని, కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న అన్నారు. శుక్రవారం జమ్మికుంట మున్సిపల్ పరిధి కొత్తపెల్లి లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బల్మూర్ వెంకట్ రెండేళ్లుగా ప్రజలకు అండగా ఉంటూ, ఆపద సమయంలో ఆదుకుంటున్నారన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అభయ హస్తం ఆరు గ్యారంటీ కార్డులు 1)ఇందిరమ్మ ఇళ్లు లేని వారికి ఇంటి స్థలం తో పాటు ఇళ్ళు నిర్మాణానికి 5 లక్షల రూపాయలు 2) గృహలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతి నెల రూపాయలు 2500 ,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ , మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం 3) యువ వికాసం పథకం ద్వారా విద్యార్థులకు 5లక్షల రూపాయలు విద్యా భరోసా కార్డు ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ 4) చేయూత పథకం ద్వారా 4000 రూపాయలు నెల వారి పించన్,10లక్షల రూపాయలు రాజీవ్ ఆరోగ్య శ్రీ, 5) గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 6) రైతు భరోసా పథకం ద్వారా ప్రతి ఏటా రైతులకు, కౌలు రైతులకు 15000 రూపాయలు, వ్యవసాయ కూలీలకు ప్రతి ఏటా 12000 రూపాయలు, ప్రతి పంటకు క్వింటాలుకు 500 రూపాయల పథకాలను కాపీ కొట్టి బారాస పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిందని అన్నారు.మళ్ళీ ఒక సారి తెలంగాణా ప్రజలకు మాయ మాటలు చెప్పె ప్రయత్నం భారస పార్టీ చేస్తుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానున్నదని, అన్ని సర్వేలు కాంగ్రెస్ పార్టీ వైపు చూపిస్తున్నాయని అన్నారు. ప్రజల నుంచి పార్టీకి స్పందన వస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు. గత 2004 లో శ్రీమతి శ్రీ సోనియా గాంధీ గారు అప్పటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో మ్యానిఫెస్టోలో ప్రకటించిన ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్, 108, 104, 9 రకాల రేషన్ పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, ఉపాధి హామీ పథకం, రైతులకు ఏకకాలంలో రుణమాఫీ, రైతులకు ఉచిత విద్యుత్ ఇంకా ఎన్నో బృహత్తర పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయడం జరిగిందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందటే మడమ తిప్పదు అని అన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ చైర్మన్ ఎండి సలీం పాష, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతుల శ్రీనివాస్, పందిళ్ళ శంకర్, చిలువేరు రాజమౌళి, కొత్తూరి సాగర్, గొట్టే ప్రభుదాస్, మడిపెల్లి అశోక్, గుర్రపు మురళి, వెనిశెట్టి ప్రకాష్, లోకిని అంజి, అకినపెల్లి మహేందర్, లింగంపల్లి లింగారావు,రొమాల రాజ్కుమార్, బోళ్ళ కుమార్, మైసా సురేష్, గుర్రం ప్రవీణ్, నాగపురి ప్రభాకర్, ఎండి. జియా ఉల్ అలీ, మచ్చ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేటలో దుర్గామాత నవరాత్రోత్సవాలు



**సికింద్రాబాద్ అక్టోబర్ 20 (ప్రజామంటలు):** నిజాంపేటలో పలు చోట్ల నెలకొల్పిన అమ్మవారి మండపాల వద్ద దుర్గామాత నవరాత్రోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ప్రత్యేకంగా అలంకరించిన అమ్మవారి సన్నిధానాన్ని నిత్యం వేలాది మంది దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆలిండియా ముదిరాజ్ సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్లు, నాయకులు బాలకృష్ణ, తదితరులు దుర్గామాత అమ్మవార్లను దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మండప నిర్వాహకులు వెంకటేశ్వర్లు, బాలకృష్ణ లను అమ్మవారి శేషవస్త్రంతో సత్కరించి, తీర్థప్రసాదాలను అందచేశారు.



## ఓటును సక్రమంగా వినియోగించుకోవాలి

### ఓటరు అవగాహన సదస్సు

**కోరుట్ల రూరల్ అక్టోబర్ 20 (ప్రజామంటలు):** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తమ ఆటపాటల ద్వారా గ్రామ ప్రజలకు ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. కోరుట్ల మండలంలోని మోహన్ రావు పేట గ్రామంలో భూత్ నెం. 136, 137, 138 లలో 100% ప్రజలు ఓటును సక్రమంగా వినియోగించాలని అలాగే డబ్బుకు లొంగకుండా తమ ఓటు హక్కును వినియోగించాలని వివరించారు. ఈ బూతు నెంబర్లలో పోలింగ్ శాతం పెరగాలని దీనికి ప్రజలందరూ సహకరించాలని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ, బిఎల్వో లు మరియు కళాకారులు రాగుల పరశురాం గౌడ్, ఎములవాడ మహిపాల్, పలిగిరి రాజేందర్, పంచిరి ప్రవీణ్ కుమార్, పంబాల రమేష్ పాల్గొన్నారు.

# అవినీతి రహిత పాలనకోసం బీజేపీని గెలిపించండి

### కొడిపల్లి గోపాల్ రెడ్డి



**కోరుట్ల/కథలాపూర్ అక్టోబర్ 20 (ప్రజామంటలు):** కథలాపూర్ మండలంలోని చింతకుంట గ్రామంలో భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపల్లి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.... రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నారని అదేవిధంగా దేశంలో అవినీతి లేని పాలనను తీసుకురావాలంటే బీజేపీని గెలిపించాలని రైతులకు చేతివృత్తుల వారికి అనేకమందికి సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత కేంద్రంలోని భారతీయ జనతా పార్టీది అని కానీ ఈ రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభు త్వము ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఇచ్చిన హామీలను మరచి కొత్త పథకాల ను తీసుకువచ్చి కేవలం వారి కార్యకర్తలకు మాత్రమే ఆ పథకాలను అందజేయడం అర్హులను గుర్తించకపోవడం చాలా విడ్డూరం ఈ పథకాల ద్వారా అనేక మందికి నిరుపేదల కు అన్యాయం జరుగుతుందని ఈ పథకాలను అందరికీ అందించాలని డిమాండ్ చేశారు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఇక్కడ గెలిపించిన ఎమ్మెల్యే అభివృద్ధి పనులను చేయక దేశాలను పట్టుకు తిరిగి మండలాన్ని అభివృద్ధి కి దూరంగా ఉంచారని రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్కు ఓటు వేయవద్దని ఈ సందర్భంగా కోరారు భారతీయ జనతా పార్టీ ఎవరికి టికెట్ కేటాయించిన అందరం కలిసికట్టుగా పనిచేస్తామని గ్రామంలోని యువకులు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బిజెపి కంటే సత్యనారాయణ, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు వినోద్ రెడ్డి, మల్యాల మారుతి, విష్ణు, వెంకట్ గౌడ్, కమలాకర్, భూక్య తిరుపతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వాహన తనిఖీల్లో | జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

# రూ. 15,67,380 నగదు, 254.87 లీటర్స్ లిక్కర్ సీజ్



**జగిత్యాల అక్టోబర్ 20 (ప్రజామంటలు):** సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జిల్లా పరిధిలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తునామని జిల్లా ఎస్పీ తెలిపారు. గడిచిన 24 గంటలో జిల్లా పరిధిలో వాహనాల తనిఖీల్లో మొత్తం 15,67,380/- రూపాయలు, 254.87 లీటర్స్ విలువ గల లిక్కర్ సుమారుగా అంచనా విలువ 1,08,654/-రూపాయలు, ఇతర వస్తువులు 1078, చీరలు 200, వైట్ షర్ట్స్ 132, హ్యాండ్ బ్యాగ్స్ 40, హాట్ బాక్సెస్ 270 సుమారుగా అంచనా విలువ 7,57,670/- పట్టుకొని జిల్లా గ్రీవెన్స్ కమిటీకి అప్పగించడం జరిగిందని అన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జిల్లా పరిధిలో ఎవరైన ఎక్కువ డబ్బులను తీసుకువెళ్లరాదని ఒక వేళ తీసుకెళ్తే రసీదు, తగిన పత్రాలు వాటి వివరాలు ఉండాలని అన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే డయల్ 100 కి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన, ఎన్నికల నియమావళి ప్రకారం ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## జర్నలిస్ట్ పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి

### టిజిపిఏ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ప్రభాకర్ (ప్రభు) పవన్ కుమార్




**జమ్మికుంట అక్టోబర్ 20 (ప్రజామంటలు):** గత నాలుగు రోజులకు కరీంనగర్ జర్నలిస్టులపై జర్నలిస్టు నాయకులపై పెట్టిన కేసులను ఉపసంహరించుకొని ఎత్తివేయాలని తెలంగాణ పేరెంట్స్ అసోసియేషన్ టిజిపిఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు) విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ ప్రెస్ భవనం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రభుత్వాలకు ప్రజలకు వారదులుగా ఉంటూ నిస్వార్థంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. రెండు మూడు దశాబ్దాలు తమ కుటుంబాలను దూరం పెట్టి జర్నలిజంపై ఉన్న మక్కతో చాలీచాలని జీవన విధానం కొనసాగిస్తూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ప్రజలను చైతన్యం చేయడంలో ప్రధాన భూమిక జర్నలిస్టులు పోషించారని, గల్లీ నుండి ఢిల్లీ దాకా తెలంగాణ ఆకాంక్షలు ఉద్యమాల ద్వారా ఈ సమాజానికి తెలియజేస్తూ కర్తవ్యాన్ని నిర్వర్తించారని తెలిపారు. అలాంటి అర్హులైన జర్నలిస్టులకు నివేశన స్థలాలు కేటాయించకుండా, అనర్హులకు ఇవ్వడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా అనర్హులైన జర్నలిస్టులను గుర్తించి వారి పేర్లను తొలగించి అర్హులైన జర్నలిస్టులకు ప్రవేశ స్థలాలు ఇవ్వాలని కోరారు. స్థలాలు నివేషణ స్థలాల కేటాయింపులు జరిగిన అవకతవకలపై ప్రశ్నించిన జర్నలిస్టులు ప్రజా పక్షం జర్నలిస్ట్ చేతన్, టియు డబ్ల్యూ జె రాష్ట్ర ఉపాధ్యక్షులు, కరీంనగర్ జిల్లా తాడూరి కరుణాకర్, జనం సాక్షి కరస్పాండెంట్ పిఎస్ రవీందర్లపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకొని ఎత్తివేయాలని జిల్లా సిపి కి విజ్ఞప్తి చేశారు. అనార్హులైన జర్నలిస్టుల పేర్లు తొలగించి అర్హులైన జర్నలిస్టులకు వెంటనే స్థలాలు మంజూరు చేయాలని కోరారు. ఇట్టి అక్రమ కేసులను ఎత్తివేయకుంటే తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు తెలుపుతూ రాష్ట్రంలో ఉన్నా లక్షలాదిమంది తల్లిదండ్రులను ఏకం చేసి ఉద్యమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడిష పవన్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ దార మధు, టీజీపీఏ రాష్ట్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర సెక్యూరిటీ ఫోర్స్ కన్వీనర్ డి.ఎస్ నందం, అనిల్, గంజాయిల గంగాధర్, రేండ్ల శంకర్, పోతు శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి రాగానే షుగర్ ఫ్యాక్టరీ తెరిపించే ఏర్పాటు

### ఏఐసిసి మాజీ అధ్యక్షులు, రాహుల్ గాంధీ

**కోరుట్ల అక్టోబర్ 20 (ప్రజామంటలు):** ఏఐసిసి మాజీ అధ్యక్షులు, ప్రస్తుత పార్లమెంట్ సభ్యులు, రాహుల్ గాంధీ తెలంగాణ విజయ యాత్రలో భాగంగా కోరుట్ల నియోజకవర్గంలో పర్యటించారు. కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగారావు ఆధ్వర్యంలో రాహుల్ గాంధీకి ఘన స్వాగతం పలకడం జరిగింది. మొదటిసారి కోరుట్ల నియోజకవర్గానికి వచ్చిన రాహుల్ గాంధీని శాలువాతో సత్కరించారు. పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, బట్టి విక్రమార్క మరియు రాష్ట్ర నలుమూలల నుండి కోరుట్ల నియోజకవర్గంకి స్థానిక ముక్కస్ ఫంక్షన్ హాల్ లో నర్సింగరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భోజన విరామ సమయంలో రాహుల్ గాంధీ తో మూసివేసిన షుగర్ ఫ్యాక్టరీ గురించి మాట్లాడగా మనం అధికారంలోకి రాగానే మూడు నెలల్లో షుగర్ ఫ్యాక్టరీ తెరిపించే ఏర్పాటు చేద్దాం అని చెప్పడం జరిగింది. మా ప్రాంతంలో గల్ఫ్ భాధితులు ఎక్కువగా ఉంటారు అనగానే ప్రత్యేక కార్యాచరణ చేద్దామన్నారు, మరియు పసుపు బోర్డు ఏర్పాటు చేసి మద్దత్తు ధర ప్రకటిస్తాం అని చెప్పారు. కోరుట్ల నియోజకవర్గం న్యాయవాదులు కలువగానే వారు కోరుకుంటున్న 41 ఆ సిఆర్పిసి నీ నిలిపివేయాలని రాహుల్ గాంధీ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణ రావు, పట్టణ అధ్యక్షులు గంగాధర్, రాజం, నయీమ్, జలపతి రెడ్డి, లింగారెడ్డి, హాఫిజ్, రజాక్, స్థానిక కోరుట్ల నియోజకవర్గం అన్ని గ్రామాల నుండి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు, జువ్వాడి అభిమానులు, మహిళా సోదరులు పాల్గొన్నారు.



prajamantalau daily pages (21-10)_times of varha main (13-2).qxd 10/21/2023 1:14 AM Page 5



# నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకోవద్దు

### మీకు అండగా తెలంగాణ ప్రజలు ఉన్నారు

### ఓయు జెఎసి బాల లక్ష్మీ



**జనగామ అక్టోబర్ 20 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలో స్థానిక ఎస్ ఎస్ అర్ డిగ్రీ కళాశాలలో జనగామ జిల్లా జెఎసి ఆధ్వర్యంలో మంగళంపల్లి రాజు అధ్యక్షతన నిరుద్యోగులకు మద్దతుగా రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. రాజకీయ, విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని విద్యార్థులు, నిరుద్యోగులు ఎవ్వరుకూడ ఉద్యోగాల కోసం ఆత్మహత్యలు చేసుకోవద్దని, ఉద్యోగ నియామకాల కోసం తెలంగాణ ప్రజలు మీకు అండగా పోరాడతారని ఏకగ్రీవంగా తీర్మానించింది.. ఈ రౌండ్ టేబుల్ సమావేశంను జనగామ గద్దర్ జి.కృష్ణ పాటతో ప్రారంభించగా ఈ సందర్భంగా ఓయు జెఎసి బాలలక్ష్మీ మాట్లాడుతూ తెలంగాణ కోసం కొట్లాడి ఆత్మబలిదానం చేసుకున్న విద్యార్థుల ఆత్మ గోషించేలా బిఆర్ఎస్ పార్టీ, కెసిఆర్, కెటిఆర్ వ్యవహరిస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో మొదటగా దగాపడ్డది విద్యార్థులే అని, గ్రూప్ 2 వాయిదాపడి ఆత్మహత్య చేసుకున్న ప్రవలికను కెసిఆర్ అవమానించినందుకు వెంటనే మంత్రి పదవినుంచి తొలగించాలని డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ టిపి నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఇందుర్తు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ షర్మిల ప్రతివారం ఒకరోజు నిరుద్యోగుల కోసం పోరదిందని, నిరుద్యోగులకు అండగా పార్టీ ఉంటుందని, బిఆర్ఎస్ ను గద్దె దించడమే నిరుద్యోగులకు బరోసా అని తెలిపారు. బిఎస్పి నియోజకవర్గ ఇంచార్జి జరిపోతుల కుమార్ మాట్లాడుతూ ప్రవీన్ కుమార్ తమ పార్టీ మేనిఫెస్టోలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని తెలిపారని, బహుజన రాజ్యంలో నిరుద్యోగులు ఉండరని తెలిపారు. జెఎసి సలహాదారులు, కవి, రచ యిత రెడ్డి రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ వచ్చినంక విద్యార్థులు చనిపోతుంటే ఇది మన ప్రభుత్వమా, లేక ఆంధ్రోళ్ల ప్రభుత్వమా అని ప్రశ్నించారు. ఎం.అర్.పి.ఎస్ జిల్లా అధ్యక్షుడు పైసా రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులు ఇంటికి బారమయ్యరన్న అభద్రతాభావంలో ఉన్నారని, వారిని ప్రభుత్వం మోసం చేసిందని, కానీ ప్రజాస్వామ్యంలో ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలను ప్రజలు ఒడిస్తారని హెచ్చరించారు. కెయు జెఎసి నాయకులు ఆసర్ల సుభాష్ మాట్లాడుతూ యూనివర్సిటీలో చదువుతున్న విద్యార్థులు ఉద్యోగాలు లేక ఉరి వేసుకుని చస్తున్నారనీ, నోటిఫికేషన్ వచ్చినా ఉద్యోగం రాదనే భావనలో విద్యార్థులు ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్కస్ సంస్థల డైరెక్టర్ బండి దీప్తి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం 2018 లో నిరుద్యోగ భృతి ఇస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు నిరుద్యోగులకు అన్యాయం చేస్తామనే విధంగా ఎన్నికలకు వెళుతున్నారని, బిఆర్ఎస్ పార్టీ కి నిరుద్యోగులు బుద్ధి చెపుతారని హెచ్చరించారు. ఎం.ఎస్పి జిల్లా నాయకులు భాస్కర్ , టిజివిపి జిల్లా ప్రధాకార్యదర్శి తుంగ కౌశిక్, మహా ఎంఆర్పిఎ జిల్లా అధ్యక్షుడు గండి ప్రవీణ్, విఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండ్రా ప్రవీణ్, జనసేన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు రాజ్ కుమార్, బిఎస్పి జిల్లా నాయకులు కుమార్, పట్టణ అధ్యక్షుడు వేంపటి అజయ్, దికొండ హరీష్, అభిలాష్,నర్సింగ్, అప్పు, అరుణ్ పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్. నుంచి కాంగ్రెస్ లో చేరికలు




**నర్మెట్ట అక్టోబరు 20 (ప్రజామంటలు):** జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండలంలోని మల్కపెట గ్రామం నుంచి బి.ఆర్.ఎస్ పార్టీ నుంచి జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

### పార్టీలో చేరిన వారు:

మల్కపేట గ్రామ మాజీ సర్పంచ్ బానోత్ శంకర్ నాయక్,మల్కపెట గ్రామ మాజీ సర్పంచ్, బానోతు సిద్దులు నాయక్, మల్కపేట గ్రామ మాజీ సర్పంచ్, అరూరి అంజయ్య, మల్కపెట గ్రామ మాజీ ఉప సర్పంచ్ బానోతు బాలు నాయక్, మల్కపెట గ్రామ మాజీ ఉప సర్పంచ్, బానోతు పిర్య నాయక్, మరియు మల్కపేట గ్రామ వార్డు. మెంబర్లు అజ్మీరా రాజు నాయక్, బానోతు జగ్గు నాయక్, బానోతు కొమురు నాయక్, బానోతు బాల నాయక్, మల్క పేట స్కూల్ చైర్మన్ లకావత్ బలరాం నాయక్, ఎక్స్ కారోబార్ పోత్కూరు శంకరాచారి, బానోతు జేమ్లా నాయక్, బానోతు నరినాయక్, బానోత్ యాకుబ్ నాయక్, గ్రామ యూత్ నాయకులు బానోతు చందర్ నాయక్, బానోత్ నరేష్ నాయక్, బానోతు నాగరాజు నాయక్, బానోతు రవీందర్, బానోత్ మహేష్, బానోత్ మోహన్, హనుమంతపురం గ్రామ నాయకులు చంద్రమౌళి, తదితరులు కాంగ్రెస్ పార్టీ లో చేరారు.

## కోరుట్లలో త్రిశక్తి మాతకు భోనాల సమర్పణ



**కోరుట్ల అక్టోబర్ 20 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో గణేశ నవదుర్గా మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి మాత కు భోనాలను సమర్పించారు. గురువారం సాయంత్రం త్రిశక్తి మాతకు అంగరంగ వైభవంగా, డప్పు చప్పుళ్లతో, అమ్మ వారి పూన కాలతో, భక్తి శ్రద్ధలతో 60కి పైగా బోనాలను సమర్పించారు. అనంతరం అర్చకులు వినయ్ శర్మ వేద మంత్రాలతో అమ్మవారికి పూజ కార్యక్రమం, బోనాలను భక్తులతో సమర్పణ చేయించారు. ఈ సందర్భంగా ఆధిక సంఖ్యలో మహిళ భక్తులు పాల్గొని తమను తమ పిల్లలను ఆరోగ్యంగా ఉంచుకొని తమకు సౌభాగ్యం కల్పించాలని అమ్మవారిని కోరారు. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా మండలి గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణ, అధ్యక్షులు కటుకం గణేష్ ఉపాధ్యక్షులు తాటిపాముల రమేష్ ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్ సహాయ కార్యదర్శి పోతని రాజేశం కోశాధికారి ఆడువాల ప్రభాకర్, సభ్యులు కటుకం గంగారాం కస్తూరి రాజేశ్వర్, చింత కృష్ణ స్వామి, బోగ గోపి, చింతకింది సత్యనారాయణ, గాజుల రమేష్, అర్చకులు వినయ్ పంతులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంల రాండమైజేషన్



**జగిత్యాల అక్టోబర్ 20 (ప్రజామంటలు):** రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం ల మొదటి రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా తెలిపారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కేంద్రం లోని ఈవీఎం గోడౌన్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిదుల సమక్షంలో బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్స్ ల మొదటి రాండమైజేషన్ ను నిర్వహించడం జరిగిందనీ తెలిపారు. జిల్లా లోని కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి నియోజక వర్గాలకు సంబంధించి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్ (ఈవీఎం) కేటాయింపు ప్రక్రియ పూర్తి చేశామని తెలిపారు. ఆయా మెటీరియల్ లను సంబంధిత నియోజకవర్గాలలోని స్ట్రాంగ్ రూములకు పోలీస్ భద్రత మధ్య తరలించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ బి.ఎస్. లత, నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు దివాకర, రాజేశ్వర్, నరసింహ మూర్తి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి హన్మంత రావు, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ప్రచారం ప్రారంభం



**మెట్ పల్లి అక్టోబర్ 20 (ప్రజామంటలు):** మెట్ పల్లి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కల్వకుంట్ల సంజయ్ అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మెట్ పల్లి పట్టణంలో ప్రచార కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కల్వకుంట్ల సంజయ్ ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నాలుగు సార్లు గెలిపించిన కోరుట్ల నియోజకవర్గం ప్రజలు మరో కల్వకుంట్ల సంజయ్ ని గెలిపించాలని తాను చేసిన అభివృద్ధి పనులు చూసి అలాగే అందరితో పార్టీలకు అతీతంగా పని చేసిన వ్యక్తిగా నన్ను ఇన్ని రోజులు గౌరవించి గెలిపించిన మీరు కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. పార్టీ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ నాన్న చేసిన అభివృద్ధి పనులు చూసి నేను కరోనా టైం లో మీ మధ్యలో ఉన్నాను ఇక మీ సౌకర్యాలు మీ కష్టసుఖాల్లో భాగస్వామ్యం అవుదామని మీ సేవ చేద్దామని రావడం జరిగింది ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రానావేణి సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మన్ పట్టణ పార్టీ అధ్యక్షులు బోయినపల్లి చంద్రశేఖర రావు, కౌన్సిలర్ కో ఆప్షన్ సభ్యులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జగిత్యాల పర్యటనలో మొబైల్ టిఫిన్ సెంటర్లో దోష వేసిన రాహుల్ గాంధీ

### కల్లు గీత కార్మికులతో ముచ్చటించిన రాహుల్

### ఓ చిన్నారితో కాసేపు గడిపిన రాహుల్ గాంధీ



**మల్యాల అక్టోబర్ 20 (ప్రజామంటలు):** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్వయంగా దోస చేసి తన పక్కనే ఉన్న రేవంత్ రెడ్డి కి పార్టీ నాయకులకు తినిపించారు. కరీంనగర్ నుండి బస్ లో జగిత్యాలకు వచ్చే దారిలో మాల్యాల క్రాస్ రోడ్డు వద్ద మొబైల్ టిఫిన్ సెంట్రర్ వద్ద ఆగిన రాహుల్ తానే స్వయంగా పెనంపై దోస వేశారు. స్వయంగా 4 దోసెలు వేసిన రాహుల్ గాంధీ, తాను కుడా కార్యకర్తలతో కలసి టిఫిన్ చేశారు. ఈ సందర్భంగా టిఫిన్ సెంటర్ నిర్వాహకునితో ఆయన ముచ్చటించారు. అలాగే, మార్గ మధ్యలో కల్లు గీత కార్మికుల కనపడటంతో రాహుల్ బస్సు ఆపి వారి వద్దకు వెళ్లారు. వారితో మాట్లాడి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు.

## తాడిచెట్టు పై నుండి పడి గీతా కార్మికునికి తీవ్ర గాయాలు



**ఎల్కతుర్తి అక్టోబర్ 20 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామంలో వృత్తిరీత్యా తాడి చెట్లు ఎక్కడానికి వెళ్లిన గీతా కార్మికుడు అనుకోకుండా చెట్టు మీద నుండి కింద జారి పడడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. పచ్చి కట్ల రమేష్ చెట్టు మీద నుండి జారి పడటంతో చుట్టు పక్కల ఉన్న గీత కార్మికులు ఉదాహరణ అతని దగ్గరికి వెళ్లి చూడగా అపార స్థితిలో ఉన్నాడు. అతనికి భార్య ఇద్దరు పిల్లలు కొడుకు, కూతురు. అతను తిరిగి తాడి చెట్లు ఎక్కలేని స్థితిలో ఉన్నందున ప్రభుత్వమే ఆదుకోవాలని సంఘ నాయకులు కోరారు.

## నేడే (అక్టోబర్ 21) అమర వీరుల సంస్మరణ దినోత్సవం

### ధర్మపురిలో ఏర్పాట్లు

### (రామ కిష్టయ్య సంగన భట్ల)






**ధర్మపురి అక్టోబర్ 20 (ప్రజామంటలు):** విధి నిర్వ హణలో అసువులు బాసిన పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఏటా అక్టోబర్ 21న జరుపుకునే క్రమంలో శనివారం ధర్మపురి క్షేత్రంలో కార్యక్రమ నిర్వహణకు పోలీసు శాఖ ఏర్పాట్లు చేయడంలో నిమగ్నమైనారు. కరీంనగర్ పాత జిల్లాలోనే ప్రప్రథమంగా పోలీసు స్టేషన్ బయట ప్రజా సహకారంతో నిర్మించిన పోలీసు అమర వీరుల స్థూపాన్ని 2005 సంవత్సరంలో అక్టోబర్ 21వ తేదీన లాంఛనంగా ఆవిష్కరించారు. పీపుల్స్ వార్ ఉద్యమ చరిత్రలో రాష్ట్రం లోనే ప్రప్రథమంగా ధర్మపురి క్షేత్ర నడిబొడ్డున సాయుధ ఆర్మ్డ్ రిజర్వ్ కానిస్టేబుల్ కోమల్ రెడ్డిని (ఎ. ఆర్ కానిస్టేబుల్ 1072), 1985, జూలై 23న హతమార్చడం జరిగింది. 2004 సంవత్సరం నిర్వహించిన అమర వీరుల వారోత్సవాల సందర్భంగా, ప్రజా ప్రతినిధులు, నాయకులు చేసిన సూచనలను అనుసరించి, క్షేత్రంలో పోలీసు అమర వీరుల స్మృత్యర్థం స్థూపాన్ని నిర్మించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో, 2005లో అమరవీరుల సంస్కరణ దినమైన అక్టోబర్ 1వ తేదీన, అమర పోలీసుల స్థూపాన్ని ఆవిష్కరించేందుకు పోలీసు అధికారులు ఘనంగా ఏర్పాటు చేశారు.. ఈ ప్రాంతంలో హింసలో అసువులు బాసిన పోలీసులు నిరంతరం స్మరణకు వచ్చేలా సదరు నిర్మాణ కార్యక్రమాన్ని నాటి సర్కిల్ ఇన్స్పెక్టర్ దామెర నర్సయ్య, సబ్ ఇన్స్పెక్టర్ కట్ట హరిప్రసాద్ ఆధ్వర్యంలో లాంఛనంగా ప్రారంభించగా, 2005లో సిఐ నల్ల మల్లారెడ్డి చొరవతో, ఎస్ఐ కోటేశ్వర్ సిబ్బంది నిర్మాణ పనులను పూర్తి గావించారు. నాటి సిఐ మల్లారెడ్డి స్థూపావిష్కరణ చేశారు. రాష్ట్రం లోనే ప్రప్రథమంగా తీవ్రవాదులచే ధర్మపురి క్షేత్ర నడిబొడ్డున , బస్ స్టేషన్ సమీపాన, 1985 జూలై 23వ తేదీన పీపుల్స్ వార్ చే కాల్చి చంపబడిన సాయుధ కానిస్టేబుల్ చల్ల కోమల్ రెడ్డితో పాటు ధర్మపురి మండలంలోని నేరేళ్ళ మరియు సారంగాపూర్ మండలంలోని బట్ట పెల్లి, పోతారం మధ్య రోడుపై 1993 అక్టోబర్ 12వ తేదీన పీపుల్స్ వార్ తీవ్రవాదులు పేల్చిన మందు పాతరలో మృతి చెందిన సారంగాపూర్ స్టేషన్ కు చెందిన హెడ్ కానిస్టేబుల్ (శ్రీనివాస్ 1515), అదే స్టేషన్లో పని చేసిన శ్రీనివాస్ (పిసి 2290), జగి త్యాల టౌన్లో పనిచేసిన ప్రకాశ్ (పిసి 818) జగిత్యాల రూరల్ పోలీసు స్టేషన్లో పనిచేసిన రాజయ్య (పిసి176) ల సంస్మరణార్థం వారి పేర్లు చెక్కిన, ఫలకాన్ని ఏర్పాటు చేశారు. అయితే ఇటీవల మున్సిపల్ రోడు విస్తరణలో భాగంగా సదరు పోలీసు అమర వీరుల స్థూపాన్ని తాత్కాలికంగా తొలగించి, తిరిగి ఏర్పాటు చేశారు. ఈ రోజు ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రమణ మూర్తి మార్గదర్శకత్వంలో, సబ్ ఇన్స్పెక్టర్ దత్తాత్రి ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ సమీపంలోని అమర వీరుల స్తూపం వద్ద పోలీసులు సంస్మరణ దినాన్ని ఘనంగా జరిపేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

## దుర్గమ్మ వద్ద కుంకుమార్చన, అన్నదానం



**మల్లాపూర్ అక్టోబర్ 20 (ప్రజామంటలు):** దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భాగంగా ఆరవ రోజైన శుక్రవారం రోజున కొత్త దామరాజు పల్లి గ్రామంలో దుర్గ దేవి సేవా సమితి ఆధ్వర్యంలో కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు.మహిళలు పెద్ద ఎత్తున కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు.అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అన్నదాతగా సిఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత చెన్నమనేని లతా-శ్రీనివాసరావు దంపతులు నిలిచారు. కుంకుమార్చన అనంతరం భక్తులు, గ్రామ ప్రజలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బద్దం సరిత కమలాకర్, ఎంపీపీ కాటిపల్లి సరోజన ఆదిరెడ్డి, దుర్గా దీక్ష స్వాములు, దుర్గ సేవా సమితి సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



**జిల్లా కేంద్రంలోని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సాయంత్రం కోర్టు ఆవరణలో బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. బతుకమ్మ పాటలకు అనుగుణంగా చప్పట్లు కొడుతూ బతుకమ్మ సంబరాలను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో మహిళ న్యాయమూర్తి శ్రీనిజ, సూపరిండెంట్ ప్రణతి, శ్రీలత న్యాయవాదులు రమ్యకృష్ణ, వనిత, భీమనాతి ఉమ, అనుమల్ల జయశ్రీ, సరిత లావణ్య, హారిక, భాగ్య, స్వప్న తదితరులు పాల్గొన్నారు.**

## పంచలోహ గుర్రం విగ్రహం విరాళం



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 20 (ప్రజామంటలు):** పురాతన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవలలో నిర్వహించే వివిధ "వాహన సేవ" లలో దసరా పర్వదినం రోజున నిర్వహించే "అశ్వ (గుర్రం) వాహన" సేవకు రూ. 66,000 (అరవై ఆరు వేల ) విలువైన పంచలోహ గుర్రం విగ్రహాన్ని చెక్కిళ్ల రామగౌడ్-సత్యవతి కుమారులు, కూతురు, అల్లుడు అయిన కిర్తిధర్ గౌడ్-సరిత, విక్రమ్ గౌడ్-చందన వడ్లకొండ సతీష్ -వరలక్ష్మి దంపతులు విరాళం ఇచ్చారు. గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, గ్రామ కమిటీ సభ్యులకు వారు అందజేశారు.



**మల్యాల మండలం బల్వంతపూర్ పూర్వ మల్యాల సమితి మాజీ వైస్ ప్రెసిడెంట్ స్వర్గీయ ముత్యాల నారాయణ రెడ్డి సతీమణి శుక్రవారం పరమపదించారు. వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన జగిత్యాల ఎన్నికల ఇన్చార్జి, మాజీ మంత్రి గుడిసెల రాజేశం గౌడ్. వారితో పాల్గొన్న జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ జి. ఆర్ దేశాయ్, ప్రజాప్రతినిధులు**

prajamantalau daily pages (21-10)_times of varha main (13-2).qxd 10/21/2023 1:14 AM Page 6



## చైతన్యానికి, కళలకు కణాచి జనగామ

### తెలంగాణ తల్లి రూపశిల్పి బివిఆర్ ఆచార్య



**జనగామ అక్టోబర్ 20 (ప్రజామంటలు):** చైతన్యానికి కళలకు కణాచి జనగామ ప్రాంతమని తెలంగాణ తల్లి రూపశిల్పి, తెలుగు యూనివర్సిటీ శిల్పశాస్త్ర అధ్యాపకులు నిర్మల్ కు చెందిన బైరోజు వెంకటరమణాచారి అన్నారు. శుక్రవారం జనగామలో కవులు కళాకారులతో కలిసి పలు ప్రదేశాలు పర్యటించారు. ఈ క్రమంలో పెంబర్తికళా ఖండాలను, కళారూపాలను పరిశీలించారు. వీటిపై అధ్యయనం చేశారు. జనగామ జిల్లా కవులు కళాకారుల ఐక్యవేదిక ఆచార్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక బాధ్యులు జి. కృష్ణ, పానుగంటి రామమూర్తి, పెట్లోజు సోమేశ్వరాచారి, అయిలా సోమనరసింహచారి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ ఎం.ఎల్.ఎ. అభ్యర్థి గొల్లపల్లి చిరంజీవి ప్రచారం ప్రారంభం



**జనగామ అక్టోబర్ 20 (ప్రజామంటలు):** జనగామ జిల్లా జనగామ నియోజకవర్గ ధర్మ సమాజ్ పార్టీ ఎం.ఎల్.ఎ అభ్యర్థి గొల్లపల్లి చిరంజీవి స్వగ్రామం వెంకిర్యాల గ్రామంలో మహనీయుడు బాబా సాహెబ్ అంబేద్కర్,చాకలి ఐలమ్మ విగ్రహాలకు పూలమాల వేసి పార్టీ ప్రచారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్, మాజీ సర్పంచ్ హాజరై సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

## ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థిగా పాకాల ఇసాక్




**జనగామ అక్టోబర్ 20 (ప్రజామంటలు):** జనగామ జిల్లా ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా అధ్యక్షుడు పాకాల ఇసాక్ మద్దూరు మండల జేఏసీ కన్వీనర్ జనగామ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తారు. రాష్ట్ర నాయకులు అందేరన్న ఆదేశాలనుసారంగా బరిలో నిలబడ్డారు. 2014లో పోటీ చేసారు. ఇప్పుడు కూడా ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్నారు. దళిత కుటుంబానికి చెందిన బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ ప్రజలంతా భారీ మెజార్టీతో గెలిపించాలని పాకాల ఇసాక్ కోరారు.

## బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత రెడ్డి పుట్టినరోజు అన్నదానం



**జనగామ అక్టోబర్ 20 (ప్రజామంటలు):** జనగామ బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆరుట్ల లోకమంతరెడ్డి, జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజ్ బిజెపి పార్టీ నాయకులు సౌడ రమేష్, శానబోయిన సంపత్, తోకల హరీష్, శంకర్ సింగ్, ప్రజ్ఞాపురం ఆంజనేయులు, ఘనపురం కార్తీక్, చందు, కొత్త పల్లి సుధాకర్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సిబ్బందికి విధుల కేటాయింపు

### శిక్షణ తరగతులపై వీడియో కాన్ఫరెన్స్

**జనగామ అక్టోబర్ 20 (ప్రజామంటలు):** హైదరాబాద్ రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయం నుండి రాష్ట్ర ఎన్నికల అడిషనల్ సెక్రెటరీ లోకేష్ కుమార్. ఉమ్మడి వరంగల్ జిల్లాల ఎన్నికల అధికారులతో ఎన్నికల సిబ్బందికి విధుల కేటాయింపు, శిక్షణ తరగతులు, ఎలక్షన్స్ సంబంధిత అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. జిల్లా నుండి ఎన్నికల అధికారి కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య,సహాయ ఎన్నికల అధికారి సుహాసిని, సంబంధిత ఎన్నికల విభాగం సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ సెక్రటరీ లోకేష్ కుమార్, మాట్లాడుతూ తెలంగాణ శాసనసభ ఎన్నికలు- 2023, కు సంబంధించి ఎన్నికల సిబ్బందికి విధులు కేటాయించి ప్రదేశాలు సూచించాలని, ప్రిసైడింగ్ ఆఫీసర్స్ ,అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్ లకు మాస్టర్ ట్రేనర్స్ చే శిక్షణ తరగతులు నిర్వహించాలని, ఎన్నికల విధులకు సంబంధించి సిబ్బందిని అదనంగా సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య మాట్లాడుతూ ఎన్నికల విధులకు కేటాయించే సిబ్బంది వివరాలు నమోదు చేసి ఆర్డర్స్ జారీ చేసి, శిక్షణ నిర్వహించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణ నిమిత్తం (ఈవీఎం) ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ గోడౌన్ లో నుండి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ నుండి రవి, బిజెపి నుండి విజయ్ కుమార్, సిపిఎం విజేందర్, బిఆర్ఎస్ రావేల రవి, టిడిపి ఎస్ . శ్రీధర్, బిఎస్పీ జై. కుమార్, ల సమక్షంలో ఈవీఎంలు, వివి ప్యాట్స్, తీయడం జరిగిందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా సమాచార వైజ్ఞానిక అధికారి రాంప్రసాద్, ఎన్నికల నోడల్ ఆఫీసరర్స్ కే రాము, సయ్యద్ ఇస్మాయిల్, ఈడీఎం దుర్గారావు, ఎన్నికల విభాగం తాహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్, బిజెపి నాయకుల అబద్ధపు మాటలకు ఆగం కావద్దు

### మోసపోతే గోస పడతాం, జాగ్రత్తగా ఉండాలి

### రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్




**వేములవాడ అక్టోబర్ 20 (ప్రజామంటలు):** కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకులు చేసే మోస పూరిత మాటలను నమ్మవద్దని, కాంగ్రెస్, బిజెపి నాయకుల మాటలు విని ఆగం కావద్దని, వారి మాటలకు మోసపోతే గోస పడతాం అని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ ప్రజలకు సూచించారు. శుక్రవారం బోయినపల్లి, చందుర్తి మండల కేంద్రాలలో జరిగిన బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో వినోద్ కుమార్ మాట్లాడారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేయడం ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చి దిద్దిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని వినోద్ కుమార్ అన్నారు. 60 ఏళ్ల పాలనలో కాంగ్రెస్ పార్టీ దేశాన్ని, రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిందని, ఈ ఎన్నికలలో ఒక్క అవకాశం ఇవ్వమని కాంగ్రెస్ నాయకులు కోరడం హాస్యాస్పదంగా ఉందని వినోద్ కుమార్ పేర్కొన్నారు. కేంద్రంతో సహా 19 రాష్ట్రాలలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ ఎలాంటి అభివృద్ధి చేయనేలేదని, కొత్తగా రాష్ట్రంలో చేసేది కూడా ఏమీ లేదని, బిజెపి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేదే లేదని వినోద్ కుమార్ అన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను మోసం చేయడమే కాంగ్రెస్, బిజెపి పార్టీల నైజం అని, ఆ పార్టీల పట్ల అప్రమత్తంగా ఉండాలని వినోద్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ లీడర్ కాదని కేవలం రీడర్ మాత్రమేనని వినోద్ కుమార్ అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రాసిచ్చే స్క్రిప్టును చదివే రీడర్ మాత్రమే రాహుల్ గాంధీ అని, ఆయన మాట్లాడే ప్రతి విషయం తప్పుల తడికేనని వినోద్ కుమార్ పేర్కొన్నారు. దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ నుంచి రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వరకు కాంగ్రెస్ పార్టీది కుటుంబ పాలన పార్టీ అని, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కే.టి.ఆర్, కవిత తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ప్రజలతో కలిసి పోరాటాలు చేసి ప్రజల ఆశీర్వాదాలతో చట్టసభలకు ఎన్నికైన వ్యక్తులు అని వినోద్ కుమార్ స్పష్టం చేశారు. బిజెపి పార్టీలో కూడా అనేకమంది కుటుంబ సభ్యులు అధికార హోదాలో ఉన్నారని ఆయన తెలిపారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు వ్యవసాయం దండగ అని చెప్పారని, అతని శిష్యుడే రేవంత్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షునిగా ఉంటూ ఇటీవల అమెరికా పర్యటన సందర్భంలో వ్యవసాయానికి మూడు గంటల విద్యుత్ చాలు అని చెప్పారని, ఇలాంటి కాంగ్రెస్ నాయకుని మాటలు విని మోసపోవద్దని వినోద్ కుమార్ ప్రజలకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ రంగంలో, నీటిపారుదల రంగంలో, ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడంలో సాధించిన ప్రగతిని వినోద్ కుమార్ వివరించారు. ఈ సమావేశంలో వేములవాడ అసెంబ్లీ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, జడ్పీ చైర్పర్సన్ అరుణ రాఘవరెడ్డి, ఎంపీపీ లావణ్య రమేష్, సెస్ డైరెక్టర్ శ్రీనివాసరావు, ఫ్యాక్స్ చైర్మన్ కిషన్ రావు, శ్రీనివాస్, పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఎల్లన్న, సీనియర్ నాయకులు మనోహర్ రెడ్డి, అశోక్, కమలాకర్ రావు, వేణు, తదితరులు పాల్గొన్నారు. బోయినపల్లి, చందుర్తి మండల కేంద్రాలలో గడప గడపకు వెళ్లి ఓటర్లను కలిసి బీఆర్ఎస్ పార్టీని మరోసారి ఆదరించాలని వినోద్ కుమార్ కోరారు.

## మహిళా ముఖ్యమంత్రిగా వైయస్ షర్మిల గెలుపు తథ్యం




**స్టేషన్ ఘనపూర్ అక్టోబర్ 20 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రంలో తొలి మహిళా ముఖ్యమంత్రిగా వైయస్ షర్మిల గెలుపు తథ్యమని జిల్లా పార్టీ అధ్యక్షులు గౌరబోయిన సమ్మయ్య అన్నారు. జనగామ జిల్లా స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలో వైయస్సార్ తెలంగాణ పార్టీ స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ సంఘాల యార్మియా అధ్యక్షతన విలేఖర్ల సమావేశం శుక్రవారం ఏర్పాటు చేశారు. గౌరబోయిన సమ్మయ్య పాల్గొని మాట్లాడుతూ వైయస్సార్ తెలంగాణ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో 119 నియోజకవర్గాల్లో ఏ పార్టీతో పొత్తు లేకుండా ఎమ్మెల్యే ఎన్నికల బరిలో పోటికి సిద్ధంగా ఉన్నారని, బిఆర్ఎస్ పార్టీ చేసిన వాగ్దానాలు విస్మరించి ఒంటెద్దు పోకడలు, నియంత పాలన కొనసాగించారని, తెలంగాణ రాష్ట్రం వారి ఇంటి పార్టీగా మార్చుకొని వారి కుటుంబాన్ని బంగారం చేసుకోవడం తప్ప రాష్ట్రానికి చేసిన మేలు ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో కుమ్ములాటలతో వర్గాల విభేదాలతోనే సరిపోతున్నాయని, వైయస్ షర్మిల పాదయాత్ర చేస్తున్న క్రమంలో నెల్లుట్ల శివారులో ఇల్లు స్థలాల కోసం గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు అక్క నేనున్నానని హామీ ఇస్తూ తన సొంత ఖర్చులతో 18 లక్షలు విలువగల సోలార్ లైటింగ్ వేయించారని, మరొకసారి మాట తప్పని కుటుంబంగా నిరూపించుకున్నారని షర్మిల సీఎం అయితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీఎంగా ఉన్న నాన్న పాలనలో పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేస్తూ కొత్త పథకాలు అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా పాలన కొనసాగిస్తుందని అన్నారు. కలిసి కట్టుగా సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా యువజన అధ్యక్షులు ఊరడి శ్రీనివాస్, హరిష్, మండల నాయకులు దారా మోహన్, కన్నెబోయిన రాజు, గన్నె బాబు వెంకటయ్య, శంకర్, రాజు, యాదగిరి పాల్గొన్నారు.

## శ్రీ గాయత్రీ దుర్గాదేవి శరన్నవారాత్రోత్సవాలు













### విద్యార్థులచే సామూహిక సరస్వతీ పూజ

### అలరించిన దుర్గా, సరస్వతి, ఇతర వేషధారణలు

**జగిత్యాల అక్టోబర్ 20 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన శ్రీ గాయత్రీ దుర్గాదేవి శరన్నవారాత్రోత్సవాలలో భాగంగా ఆరవ రోజు అమ్మవారు సరస్వతీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం ఉదయం నిత్య పూజ, మంత్రపుష్పం, చిన్నారులకు సరస్వతీ పూజ అక్షరాభ్యాసం, సాయంత్రం మాతలచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. దాతల సాయంతో అల్పాహారం, భోజన ఏర్పాట్లు చేయగా పద్మశాలి సేవ సంఘ సభ్యులు, ఉత్సవ కమీటీ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. అమ్మవారి కరుణా కటాక్షాలు వారికి ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.

ఈసందర్భంగా మ హిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వేద బ్రాహ్మణుల మంత్రోత్సరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం కార్యనిర్వాహక సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు, కార్యనిర్వాహక సభ్యులు పాల్గొన్నారు.

## మేనిఫెస్టోను ఇంటి ఇంటికి పంపిణీ

### ప్రారంభించిన బిఆర్ఎస్ నాయకులు



**మహాదేవపూర్ అక్టోబర్ 20 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి తెలంగాణ మేనిఫెస్టోను ఇంటి ఇంటికి పంపిణీ కార్యక్రమంను ప్రారంభించారు ఈ సందర్భంగా చల్ల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.... ఎవరైతే దారిద్ర రేఖకు దిగువన ఉన్న పేద ప్రజలకు ఇన్సూరెన్స్ సౌకర్యం అదేవిధంగా గ్యాస్ సబ్సిడీ ధర 400 రూపాయలు పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం చక్కటి మేనిఫెస్టో ను రూపొందించారని ప్రజలందరూ మంథని నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ ఎమ్మెల్యేగా ఈ ప్రాంత ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణతో కాంగ్రెస్‌కు ఎన్నికల బంధమే

### బిఆర్ఎస్ ది పేగుబంధం : ఎమ్మెల్సీ కవిత




**నిజామాబాద్ అక్టోబర్ 20 (ప్రజామంటలు):** పేగుబంధాన్ని తెలంగాణ ప్రజలు కచ్చితంగా ఆధరిస్తారు. తెలంగాణను వెనుకబడేయడంలో ఆ పార్టీకి అనుబంధం ఉంది. హైదరాబాద్ రాష్ట్రాన్ని ఆంధ్రాలో కలిపింది నెహ్రూ. 1969 ప్రత్యేక తెలంగాణ కోసం పోరాటం చేస్తున్న వారిపై కాల్పులు జరిగింది ఇందిరా గాంధీ హయాంలో 1969 లో ప్రత్యేక తెలంగాణ కోసం ఉద్యమించిన వారిపై ఇందిరా గాంధీ కాల్పులు జరిపిస్తే 369 మంది అమరులయ్యారు. తెలంగాణకు చెందిన ఉమ్మడి రాష్ట్ర సీఎం అంజయ్యను హైదరాబాద్ విమానాశ్రయంలో రాజీవ్ గాంధీ అవమానించి ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు. 2009 లో సోనియా గాంధీ తెలంగాణ ఇస్తున్నామని ప్రకటించి వెనక్కి వెళ్లి కారణంగా వందలాది మంది అమరులయ్యారు.

prajamantalu daily pages (21-10)_times of varha main (13-2).qxd 10/21/2023 1:14 AM Page 7



# బిఆర్ఎస్ మేనిఫెస్టోపై ప్రజా స్పందన అద్భుతం

## సబ్బండ వర్గాల అభివృద్ధి సీఎం కేసీఆర్ లక్ష్యం

## మూడవసారి సీఎం కేసీఆర్ : ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి



**హుజురాబాద్ అక్టోబర్ 20 (ప్రజామంటలు):** రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ రూపొందించిన టిఆర్ఎస్ మేనిఫెస్టో పట్ల ప్రజా స్పందన అద్భుతమని ఎమ్మెల్సీ హుజురాబాద్ నియోజకవర్గం టిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సబ్బండ వర్గాల అభ్యున్నతి కోసం టిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అనేక సంక్షేమ పథకాలను రూపొందించారని రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందని కుటుంబం లేదంటే అతిశయోక్తి కాదని అన్నారు. సంక్షేమ పథకాలే సీఎం కేసీఆర్ ను, టిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తాయని ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ మూడవసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ అధిష్టిస్తారని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఆలోచించే వారిలో సీఎం కేసీఆర్ ను మించిన వారు దేశంలో లేరని అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో అద్భుతమైన అభివృద్ధి జరిగిందని దళితుల అభివృద్ధి కోసం దళిత బంధు, రైతుల బాగు కోసం రైతు బీమా, రైతు బంధు కార్యక్రమాలను ప్రారంభించారని, అన్ని వర్గాల సంక్షేమం కోసం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కెసిఆర్ కిట్టు, గృహలక్ష్మి, కెసిఆర్ భీమా మొదలైన పథకాలను ప్రారంభించారని అన్నారు. విద్యా వైద్యం బాగుపడిందని రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడమే కాకుండా ఒక్కొక్క విద్యార్థిపై 1.25 లక్షల రూపాయలు ఖర్చు చేస్తూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా గురుకులాలు తయారయ్యాయని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేని ప్రతిపక్ష నాయకులు విమర్శలు చేస్తున్నారని, ప్రగతి లేకపోతే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి 20 అవార్డులు ఎందుకు ఇస్తుందో విమర్శలు చేసే నాయకులు గుర్తుంచుకోవాలని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ పరిపాలించిన సమయంలో పించను 200 రూపాయలే ఉండేదని సీఎం కేసీఆర్ ఆ పింఛన్ ను 5 వేలకు పెంచారని అన్నారు. రైతుల రుణమాఫీ కింద 37 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేసిందని ఇది రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు రైతు పై ఉన్న ప్రేమను తెలియజేస్తుందని అన్నారు. కేవలం కొంతమంది నాయకులు అవాకులు, చివాకులు పేలుతూ ప్రజలను గందరగోళంలోకి నేడుతున్నారని, కొంతమంది స్థాయిని మరిచి విమర్శలు చేస్తున్నారని ఉ ట్టికెక్కలేనమ్మ ఊరు మీద పడిందన్న సామెతగా ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సీఎం కేసీఆర్ పై చాలెంజ్ ఎందుకు మొదట నాపై విజయం సాధించాలని ఈటెలకు సవాల్ విసిరారు. హుజురాబాద్ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషిచేసి ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు. రాబోయే ఎన్నికల్లో 100 సీట్లు సాధించి టిఆర్ఎస్ సెంచరీ కొడితే కాంగ్రెస్ రన్ అవుట్ అవుతుందని బిజెపి డక్ అవుట్ అవుతుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ కొండల్ రెడ్డి, సామాజిక సహాయకర్త వర్ధినేని రవీందర్రావు, నాయకులు గందె శ్రీనివాస్, పోరెడ్డి కిషన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ వివిధ విభాగాల నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో ముగిసిన ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియ



**జనగామ అక్టోబర్ 20 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, రిటర్నింగ్ అధికారులు, సంబంధిత ఎన్నికల విభాగం సిబ్బంది సమక్షంలో పూర్తి ఆన్లైన్ విధానం ద్వారా బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్స్ ల కేటాయింపు ( ర్యాండమైజేషన్ ప్రక్రియ) పూర్తి అయ్యిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య మాట్లాడుతూ.... జిల్లాలోని మూడు నియోజకవర్గాలకు సంబంధించి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్ (ఈవీఎం) బ్యాలెట్ యూనిట్స్, కంట్రోల్ యూనిట్స్, వివి ప్యాట్స్, కేటాయింపు ప్రక్రియ పూర్తి చేశామని రేపు ఉదయం పాలకుర్తి, స్టేషన్ ఘనపూర్, జనగామ నియోజకవర్గాల పరిధిలోని స్ట్రాంగ్ రూములకు పోలీస్ భద్రత మధ్య తరలించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి ప్రతి నియోజకవర్గ కేంద్ర పరిధిలో ప్రత్యేక హెల్ప్ డేస్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, టోల్ ఫ్రీ (1950) లకు ఎన్నికలకు సంబంధించి ఏదైనా సమస్యలు, ఫిర్యాదులు ఉంటే ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మూడు నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు (అదనపు కలెక్టర్) రోహిత్ సింగ్, మురళీకృష్ణ, రామ్మూర్తి, సహాయ ఎన్నికల అధికారిని సుహాసిని, కాంగ్రెస్ పార్టీ నుండి రవి, బిజెపి పార్టీ నుండి రాజశేఖర్, సిపిఎం పార్టీ నుండి జోగు ప్రకాష్, బిఆర్ఎస్ పార్టీ నుండి రావేల రవి, టిడిపి నుండి శ్రీధర్, బీఎస్పీ నుండి జె.కుమార్, ఎన్నికల విభాగం సిబ్బంది కలెక్టరేట్ పరిపాలన అధికారి పి.రవీందర్, తహసిల్దార్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ మెడికల్ కాలేజీలో బతుకమ్మ వేడుకలు



**సికింద్రాబాద్ అక్టోబర్ 20 (ప్రజామంటలు):** గాంధీ మెడికల్ కాలేజీలో బతుకమ్మ, దసరా వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బతుకమ్మలను అందంగా వివిద పూలతో పేర్చి , సిబ్బంది బతుకమ్మ ఆడారు. ఆయా విభాగాల్లో దుర్గామాత పూజలు సంప్రదాయ బద్ధంగా, శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో డీఎమ్ఈ డా.కే.రమేశ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.కృష్ణమోహన్, డా.రవీందర్, అసిస్టెంట్ డైరెక్టర్ పద్మాలత, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కె.వి. సుబ్బారావు,సూపరింటెండెంట్స్ ప్రభసింగ్, శివప్రసాద్, టీఎన్జీవో గాంధీ యూనిట్ ప్రెసిడెంట్ భాస్కర్ రావు, సెక్రటరీ లక్ష్మన్ రావు, ఎంపీహెచ్ఈవో శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.



## కెసిఆర్ మాటల గారడీకి తబ్బిబై గత నెల, ఈనెల యిప్పటి వరకు అసర పెన్షన్ దారులు అవస్థలు పడుతున్నారని, పండగ పూట కడుపులు మాడే రోజులు వచ్చాయని, వెంటనే చర్యలు తీసుకోవాలని సీపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగళంపల్లి జనార్దన్ డిమాండ్.



జనగామ నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పల్లా రాజేశ్వర్ రెడ్డి శుక్రవారం జనగామ పట్టణంలో ప్రచారం మొదలు పెట్టారు. రైల్వేస్టేషన్ నుండి బస్టాండు వరకు ర్యాలీ వస్తూ ఓటర్లను ప్రత్యక్షంగా కలిశారు. వీరి వెంట బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# సింహవాహనం పై భక్తులకు దర్శనమిచ్చిన స్వామివారు




**కోరుట్ల అక్టోబర్ 20 (ప్రజామంటలు):** కోరుట్ల పట్టణ ఆదర్శనగర్లో గల శ్రీ అష్టలక్ష్మి సమేత శ్రీ లక్ష్మి నారాయణ స్వామి దేవాలయంలో దసరా శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామి వారు సింహ వాహనంపై భక్తులకు దర్శనం ఇవ్వడానికి పట్టణ పురవీధుల ఉండగా వేంచేగా మహిళలు మంగళహారతులతో స్వామివారికి స్వాగతం పలికారు ఈసందర్భంగా ఆలయ అధ్యక్షులు బూరుగు రామస్వామి గౌడ్ మాట్లాడుతూ.... ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా దసరా శరన్నవరాత్రోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని అందులో భాగంగా ఉదయం ఆలయంలో యశోవృద్ధి తేనెతో అభిషేకం వ్యాపారాభివృద్ధి కుటుంబ సమస్యలు మానసిక చింతలు తీరి ప్రజలందరూ సుఖసంతోషాలు కలగాలని కోరుతూ శ్రీసూక్త లక్ష్మీ హోమం కార్యక్రమాలు సముద్రాల శ్రీరామాచార్యుల వైదిక నిర్వహణలో నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ ఉంటుందన్నారు ఈకార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు ఇందుర్తి మధుసూదనాచారి, అభినయ్ కుమారాచార్యులు, శ్రీకాంత్ ఆచార్యులు, పెరంబుదూరి శ్రీనివాస్, ఎలిశెట్టి భూమారెడ్డి, చౌటుకూరి అంజయ్య గౌడ్, ముత్యాల గంగాధర్, వెంకటేశ్వరరావు, మహేష్, వెంకట్రాములు, సురేష్, చిలుక గంగాధర్, రమేష్, కిరణ్, భూమయ్య, సతీష్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కేంద్రంలోని వాసవి గార్డెన్లో శ్రీ మహారాజ దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో అష్టాదశ శక్తి పీఠాలను చర ప్రతిష్ట చేసి పూజలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులచే అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. వైదిక క్రతువును బండపల్లి కార్తీక్ శర్మ నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.





గొల్లపల్లి మండల కేంద్రంలో బోనాల పండుగ శోభ యాత్రలో డీజే తో, కోలాటాలతో, మహిళలు, పిల్లలు, యువకులు వివిధ వేషధారణలతో భవాని మాతలు గ్రామపంచాయతీ నుండి ఊరేగింపుగా హనుమాన్ గుడి వద్దకు చేరుకుని పూజలో పాల్గొన్నారు



జగిత్యాల జయదుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం మూలా నక్షత్రం పురస్కరించుకొని చిన్నారులచే అక్షరాభ్యాసము సరస్వతీ పూజ నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు తీర్థ ప్రసాద వితరణ, అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. అమ్మవారి నామస్మరణతో మంటపం మారుమోగింది.

# అమ్మవారి ఆశీస్సులతో కాంగ్రెస్ విజయం సాధిస్తుంది



**తరిగొప్పుల అక్టోబరు 20 (ప్రజామంటలు):** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ ఆధ్వర్యంలో దేవీ శరణ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కొమ్మూరి ప్రతాపరెడ్డి తనయుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన 6 గ్యారంటీలను విస్తృతంగా ప్రచారం చేయాలని భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని తెలిపారు. కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ వగలబోయిన యాదగిరి, యూత్ అధ్యక్షుడు ఎడెల్లి శ్రావణ్ రెడ్డి, పలుచని రమేష్, బృంగి శివకుమార్, తుమ్మల పెల్లి లక్ష్మీనారాయణ, మూడికే కుమార్, అర్జుల అరుణ్ రెడ్డి, తుమ్మల పెల్లి ఉషా కిరణ్, మంద చంద్రయ్య, అర్జుల పోశిరెడ్డి, పింగిలి ఇంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ రోడ్ షో అట్టర్ ఫ్లాఫ్

## ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



జగిత్యాల కొత్త బస్టాండ్ వద్ద రాహుల్ గాంధీ నిర్వహించిన రోడ్ షో అట్టర్ ఫ్లాఫ్ గా నిలిచిందని, జనాలు రారని గ్రహించి ఇరుకైన ప్రాంతంలో ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. గ్రామాల నుండి పట్టుమని పది మంది కూడా రాలేదని, జగిత్యాల పట్టణం నుండి సైతం ప్రజలు హాజరవ్వలేదన్నారు. రాజకీయ కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చదివి అభాసుపాలయ్యారని, మార్గమధ్యంలో నూకపల్లి వద్ద నిర్మించిన పేదోడి ఆత్మగౌరవ ప్రతీక అయిన రెండు పడకల గదులను చూసి ఉంటే బాగుండేదని అన్నారు. షుగర్ ఫ్యాక్టరీని 2004 నుండి 2014 వరకు అధికారంలో ఉండి ఎందుకు తెరిపించలేదో చెప్తే బాగుండేదని, పసుపు బోర్డుకు సైతం నాడే మద్దతు ధర ఎందుకు ప్రకటించలేదని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ప్రశ్నించారు.



గొల్లపల్లి మండల కేంద్రంలో విజయదుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆరవ రోజు శుక్రవారం విజయ దుర్గ దేవి సేవా సమితి ఆధ్వర్యంలో కుంకుమార్చన నిర్వహించారు. పాల్గొన్న మహిళలు, భవాని మాతలు, సమితి సభ్యులు, గ్రామ ప్రజలు

# అక్రమ కట్టడాలకు అదుపు లేదు

## అధికారులను అరసుకుంటే ఆపేది ఎవ్వరు?



**మహాదేవపూర్ అక్టోబర్ 20 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోనీ ప్రధాన రహదారిపై అనుమతి లేకుండా ఇష్టను సారంగా కట్టడాలు కడితే అటువైపు కన్నెత్తి కూడా చూడని అధికారులు మండల పరిధిలోని కొందరు బడా బాబులు అక్రమ కట్టడాలకు పాటు పడుతుంటే రెవెన్యూ అధికారులు ఎందుకు స్పందించడం లేదో ఇప్పటి వరకు అర్థం కానీ పరిస్థితి మండల కేంద్రంలో పరిమితికి మించి గ్రౌండ్ లెవెల్ నుండి రెండు మూడు అంతస్తుల మీద అంతస్తులు కడితే ఆపే వారే లేరు మండల కేంద్రానికి కూతవేటు దూరంలో అక్రమ కట్టడాలు జరుగుతుంటే ఇప్పటివరకు అధికారులు స్పందించక పోవడం అధికారుల పర్మిషన్ లేకుండా వారి ఇష్టానుసారంగా వ్యవహరించడం దేనికి సంకేత మని పలువురు ఆరోపిస్తున్నారు ఆదివారం రాగానే అనుమతి లేని స్లాబులు ఎన్నో మండల కేంద్రంలో వేసుకున్నారు ఆదివారం సెలవు దినం కావడంతో వీరి అక్రమ కట్టడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది పరిమితికి మించి స్లాబులు వేస్తున్న ఇంటి యజమానులపై చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు దారితీస్తుంది అధికారులను వీరేమైన అరుసుకుంటు న్నారా అనే అపోహలకు దారితీస్తుంది ఇలాంటి క్రమంలో అక్రమ నిర్మాణాలు చేస్తున్న బడా బాబులపై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# ఓట్లు ( మిని కవిత )

ఎలక్షన్ల పేరు చెప్పి
కలెక్షన్లు వసూలు చేసి
నోట్లు పంచి ఓట్లు కొని
కోట్లు కోట్లు సంపాదించే
బడా నాయకులు ఉన్నంత వరకు
పేదవాని ఆకలి
మంటలారవు
భారతావని కన్నీటి బిందువులు
ఆగవు



రచన: నిమ్మ జయపాల్ రెడ్డి
జనగామ





జగిత్యాల పట్టణ కాంగ్రెస్ పార్టీ కి చెందిన మైనార్టీ నాయకులు, యువకులు 50 మంది మైనార్టీ పార్టీ అధ్యక్షుడు ముజ్జు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరగా జగిత్యాల బి అర్ ఎస్ పార్టీ కార్యాలయం మోతే రోడ్డు లో పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. పాల్గొన్న పార్టీ పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్, మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, అమీన్, ఫారుక్, పిన్ను, కమాల్, తదితరులు

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com